ప్రజాశక్తి

గురువారం 4 డిసెంబరు 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

భవానీపురంలో కూల్చివేసిన ఇళ్లు; నిరాశ్రయులైన బాధితులు (అంతర్‌చిత్రంలో) సిఎం నివాసం వద్ద ఆందోళన చేస్తున్న మహిళలు

భవానీపురంలో ప్లాట్లు కూల్చివేత

రోడ్డునపడ్డ బాధితులు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : విజయవాడ భవానీపురం జోజినగర్ కరెంట్ ఆఫీసు రోడ్డులో 42 ప్లాట్లలోని ఇళ్లను అధికారులు కూల్చివేయడంతో బాధితులు రోడ్డున పడ్డారు. దీంతో తమ గోడు వెళ్లబోసుకునేందుకు బుధవారం రాత్రి ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాసానికి వెళ్లారు. అక్కడ బాధితులు వినతిపత్రాలు, నివాసాలకు సంబంధించిన పత్రాలను ప్రదర్శించారు. మహిళలు సైతం సిఎం నివాసానికి వెళ్లి ఆందోళనకు దిగారు. అయితే పోలీసులు వారిని అడ్డుకుని మరుసటి రోజు రావాలని సర్దిచెప్పి పంపారు. ఉదయం సుమారు 200 మంది పోలీసులతో భవానీపురం జోజినగర్ కరెంట్ ఆఫీసు రోడ్డుకు వచ్చిన శ్రీ లక్ష్మీరామ కోఆపరేటివ్ సొసైటీ బిల్డింగ్ సొసైటీ స్థలదారులు... 42 ప్లాట్లలో నివసిస్తున్న వారిని ఖాళీ చేయించి వారి భవనాలు, రేకుల షెడ్ల నివాసాలను బుల్డోజర్లతో కూల్చివేయించారు. దీంతో బాధితులు ఆందోళనకు దిగారు. జోజినగర్ మెయిన్ రోడ్డును ఆనుకుని ఉన్న 2.17 ఎకరాల స్థలాన్ని 2001లో అబ్దుల్ మజీద్ అనే వ్యక్తి ప్లాట్లుగా అమ్మాడు. వాటిని కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్న పలువురు ప్లాట్లదారులు ఇళ్లు నిర్మించుకుని ఉంటున్నారు. ఇంటిపన్ను, నీటి పన్ను, కరెంట్ బిల్లుకు చెల్లిస్తున్నారు. కొందరైతే ఆ స్థలాలద్వారా బ్యాంకులలో రుణాలు పొంది భవన నిర్మాణాలు చేశారు. ఇప్పుడు ఆ ఇళ్లను కూల్చివేయడంతో ఆందోళనకు దిగారు.

(పూర్తి వివరాలు మెయిన్ పేజీలో)

బాధితులకు అండగా ఉంటాం

సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి బోయి సత్యబాబు

భవానీపురం జోజినగర్ 42 ప్లాట్ల యజమానులకు సిపిఎం అండగా ఉంటుందని నగర పాలక సంస్థలో ఆ పార్టీ ఫ్లోర్‌లీడర్, పార్టీ పశ్చిమ నగర కార్యదర్శి బోయి సత్యబాబు అన్నారు. జోజినగర్ కరెంటు ఆఫీస్ రోడ్డులో నివాసం ఉంటున్న 42 ప్లాట్లలో నివాసం ఉంటున్న స్థల యజమానులను ఖాళీ చేయించి నివాసాలు కూల్చివేసిన క్రమంలో ఆయన బుధవారం బాధితులను పరామర్శించారు. బాధితులకు అండగా ఉంటామని చెప్పారు. సుప్రీంకోర్టు స్టే ఇచ్చినా గౌరవించకుండా బడా వ్యక్తులకు కొమ్ముకాస్తూ సామాన్య, మధ్య తరగతి కుటుంబాలను రోడ్డున పడవేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ 200 కోట్ల విలువ చేసే 2.17 ఎకరాల స్థలంపై కన్నేసిన బడాబాబుల పన్నాగంలో 42 ప్లాట్ల యజమానులు బలిపశువులుగా మారారని పేర్కొన్నారు. నిలువ నీడలేకుండా రోడ్డున పడ్డ బాధితులకు సిపిఎం అండగా నిలిచి న్యాయ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.

గంజాయి ముఠాలు హల్‌చల్

- 20 రోజుల్లో 10 కిలోల గంజాయి పట్టివేత
- జల్సాలకు అలవాటైన యువతే పావులు

ప్రజాశక్తి - గుడ్లవల్లేరు : గంజాయి ముఠాలు విచ్చలవిడిగా హల్‌చల్ చేస్తున్నాయి. ఒక్క కృష్ణాజిల్లాలోనే మూడు ప్రాంతాల్లో గత 20 రోజుల్లో 10 కిలోల గంజాయి పోలీసులకు పట్టుబడింది. 20 రోజుల క్రితం కృత్తివెన్నులో 6 కిలోల గంజాయి, 15 రోజుల క్రితం పెనమలూరులో కిలో, గుడ్లవల్లేరు మండలం డోకిపర్రులో ఇటీవల 3 కిలోల గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. కేవలం జల్సాలకు అలవాటైన యువతే గంజాయి స్మగ్లర్ల చేతిలో పావులుగా మారుతున్నారు. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లకుండా విద్యను సగంలోనే నిలిపేసి జల్సాలకు అలవాటుపడిన కొంతమంది యువకులు మత్తుకు బానిసలవుతున్నారు. ఆ యువకులకు కొంతమంది సొమ్ము ఆశ చూపుతూ గంజాయి అక్రమ రవాణాకు ఉసిగొల్పుతున్నారు. గంజాయికి బానిసైన యువకులు మత్తులో ఊగిసలాడుతూ ఈ రొంపిలోకి దిగుతున్నారు.

ఒరిస్సా నుండి రవాణా !

కృష్ణాజిల్లాకు ఒరిస్సా నుంచి గంజాయి దిగుమతవుతున్నట్లు తెలుస్తోంది. పామర్రు, మచిలీపట్నం, ఉయ్యూరు, పమిడిముక్కల, డోకిపర్రు, కొమరవోలు ప్రాంతాల్లో ఈ గంజాయి స్మగ్లర్ల నీడ ఉంది. జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు గంజాయి ముఠాలను గుట్టురట్టు చేసేందుకు ఆదేశాలు జారీ చేశారు. గుడివాడ డిఎస్‌పి ధీరజ్ వినీల్, గుడివాడ రూరల్ సిఐ ఎస్.ఎల్.ఆర్.సోమేశ్వరరావు, గుడ్లవల్లేరు ఎస్ఐ ఎన్.వి.వి.సత్యనారాయణ ఈ ముఠాలను పట్టుకునేందుకు చర్యలు తీసుకుంటున్నారు. గంజాయికి బానిసైన వారు తమ జల్సా ఖర్చులకు గంజాయిని విక్రయిస్తున్నారు. వీరిలో కొంతమంది ఒరిస్సాకు చెందిన స్మగ్లర్లతో సంబంధాలు పెట్టుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఆ స్మగ్లర్ల వద్ద గంజాయిని తక్కువ ధరకు తీసుకువచ్చి ఎక్కువకు విక్రయిస్తున్నారు. వచ్చిన సొమ్ముతో గ్రామాల్లో ఆ యువకులు చేస్తున్న అరాచకాలకు అడ్డూ అదుపు లేకుండాపోతోంది. ఆ యువకుల అరాచకాలను ఎంతో బాధితులుగా మిలిగిపోతున్నారు. ఈ విషయాలను బయటకు వచ్చి చెప్పాలంటే హడలెత్తిపోతున్నారు.

చెడు వ్యసనాలకు గురి కావొద్దు
ఎన్.వి.వి.సత్యనారాయణ, గుడ్లవల్లేరు ఎస్ఐ

యువకులు చెడు వ్యసనాలకు బానిసలు కావద్దు. మాదక ద్రవ్యాలకు బానిసలై బంగారు జీవితాన్ని పాడుచేసుకోవద్దు. మాదక ద్రవ్యాల కొనుగోలు అమ్మకాలు, వినుయోగుదారుల పట్ల నిరంతరం నిఘా ఉంటుంది. అలాంటి నిందితులపై కఠిన చర్యలు తప్పకుండా ఉంటాయి.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి : జెసి ఇలక్కియ ఆదేశం

వార్త 2లో

రైతు ఆదాయం పెంపునకు ప్రభుత్వం చర్యలు

- 'రైతన్నా మీకోసం'లో మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి - మచిలీపట్నం రూరల్ : రైతుల ఆదాయం పెంచడం ద్వారా వారి జీవితాల్లో వెలుగులు తీసుకొచ్చేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నం మండలం గుండుపాలెంలో బుధవారం నిర్వహించిన రైతన్నా మీ కోసం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎన్టీఆర్ రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించి రైతులకు అందిస్తున్న పథకాల గురించి, వారి సమస్యల గురించి అధికారులతో మాట్లాడారు. పశువులకు అందించే డైనోప్రోస్ట్ ఇంజక్షన్ల ప్రాధాన్యతను రైతులకు వివరించి పశు సంపద పెంపొందించేందుకు అవగాహన పెంచాలని అధికారులను ఆదేశించారు. బొప్పాయి, జామకాయ, జీడి మామిడి లాంటి హార్టీకల్చర్ పంటలపై దష్టి పెట్టడంతోపాటు ఎరువుల వినియోగాన్ని వీలైనంత వరకు తగ్గించాలని రైతులకు సూచించారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంపైనా రైతులు ప్రత్యేక శ్రద్ధ చూపి ఎంఎస్‌ఎంఈ ప్రాజెక్టుల్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చిన్నాపురం నుండి కమ్మవారి చెరువు వరకు రోడ్డు పనులను పున ప్రారంభిస్తామని చెప్పారు. కాలేఖాన్ పేట నుండి చిన్నాపురం వరకు ఉన్న రోడ్డుకు రూ.6 కోట్ల అంచనాతో త్వరలో శంకుస్థాపన చేస్తామన్నారు. గుండుపాలెం నుండి చల్లపల్లి మీదుగా రుద్రవరం రోడ్డును పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకష్ణ, గొర్రెపాటి గోపీచంద్, మచిలీపట్నం రూరల్ మండలాధ్యక్షులు కాగిత వెంకటేశ్వరరావు, మార్కెట్ యార్డు చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని), మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం.రామ్ కుమార్, రైతు అధ్యక్షుడు గోపు సత్యన్నారాయణ, పీఏసీఎస్ అధ్యక్షులు తుమ్మాటి బసవ శంకరరావు, నీటి సంఘాల అధ్యక్షులు వెంకయ్య, లంకె నారాయణ ప్రసాద్, సోమశేఖర్ రావు, టిడిపి గ్రామ అధ్యక్షులు వీరమాచినేని నరసింహారావు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విశ్వావసు నామ సంవత్సర మార్గశిర శుద్ధ పూర్ణిమ

ది. 4-12-2025 గురువారం నుండి ది. 14-12-2025 ఆదివారం వరకు

కృష్ణాజిల్లా, పెడన పట్టణములో వెలసియున్న

శ్రీ పైడమ్మ అమ్మవారి జాతర మహోత్సవములు జరుగును.

కావున భక్తులెల్లరు ఉత్సవములో పాల్గొని శ్రీ అమ్మవారి కృపకు పాత్రులు కాగలందులకు కోరుచున్నాము.

అతిథులు :

గౌ॥ శ్రీ దారపురెడ్డి లక్ష్మీ వెంకట రమేష్ బాబు
ఉప కమీషనర్ - దేవదాయశాఖ, కాకినాడ

గౌ॥ శ్రీ నూతక్కి వెంకట సాంబశివరావు
అసిస్టెంట్ కమీషనర్ - దేవదాయశాఖ, కృష్ణాజిల్లా

కె. శ్రీనివాసరావు
తనిఖీ అధికారి - మచిలీపట్నం

శ్రీ అమ్మవారి సేవలో

శ్రీ దాసు వాయునందనరావు
వ్యవస్థాపక ధర్మకర్త

గోవాడ వెంకట కృష్ణారావు
కార్యనిర్వహణాధికారి
సెల్ : 94405 39374

వికలాంగులకు ఉపకరణాలు పంపిణీ చేస్తున్న ఎంపిడిఒ చిన్న రాట్నాలు, ఎంఇఒ సుధాకర్ తదితరులు

భవిత కేంద్రంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవం

ప్రజాశక్తి - విస్సన్నపేట : ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా స్థానిక భవిత కేంద్రం ఆధ్వర్యాన మండల ప్రాథమిక పాఠశాల మెయిన్‌లో బుధవారం అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సిహెచ్.చిన్న రాట్నాలు మాట్లాడుతూ ప్రభుత్వ రాయితీలను వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎంఇఒ ఇ.సుధాకర్ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల చదువుకు వీలుగా స్కాలర్ షిప్‌లు, ఉపకరణాలు, వినికిడి యంత్రాలు, శారీరక వైకల్యం కలిగిన విద్యార్థులకు ప్రతి సోమవారం ఫిజియో థెరపీ, వివిధ రకాల సౌకర్యాలను ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయతీ ఈఓ కె.హరి కష్ణ కుమార్, పాఠశాల హెచ్‌ఎం ఎం.జమలయ్య, ప్రత్యేక ఉపాధ్యాయులు వి.లజపతిరావు, ఫిజియోథెరపిస్ట్ ఏం.శ్రీనివాసరావు, ఐఈఆర్పీ ఏం.కష్ణ ప్రసాద్, డి.రాముడు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఘంటసాల పాట రసూల్ నోట...

విజయవాడ : 'ఘంటసాల పాట రసూల్ ('పాడుతా తీయగా' విజేత) నోట" మకుటంతో "డ్రీమ్ ఆడియో" చావా నరసింహారావు ఆధ్వర్యంలో బుధవారం రాత్రి స్థానిక గాంధీనగర్ కౌతా పూర్ణానందం కళావేదికపై సినీ సంగీత విభావరి ఆహ్లాదభరితంగా జరిగింది. ప్రముఖ ఔత్సాహిక గాయని వడ్డాది సూర్య కామేశ్వరి వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో ఇంకా డి.వి.రమణ, శిరీష, విష్ణుప్రియ, డాక్టర్ అమలారాణి తదితరులు కూడా ఆయా పాటలను ప్రేక్షక జన రంజకంగా ఆలపించారు. చలపతిరావు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

ఉత్సాహపూరితంగా గ్రాండ్ మ్యూజికల్ నైట్..

విజయవాడ : గాన గంధర్వులు ఘంటసాల వెంకటేశ్వరరావు 103వ జయంతి సందర్భంగా ఎన్.టి.ఆర్.ప్రణవి మ్యూజికల్ అకాడమీ (సాంస్కృతిక సామాజిక సేవా సంఘం) వ్యవస్థాపక అధ్యక్షులు, గాయకులు కారుమంచి రాజు ఆధ్వర్యంలో బుధవారం రాత్రి స్థానిక గాంధీనగర్ వి.హెచ్.గ్రంథాలయం లో గ్రాండ్ మ్యూజికల్ నైట్ ఉత్సాహపూరితంగా జరిగింది. పురుషోత్తమ ప్రసాద్, కె.వి.బి.ఆనంద్, బ్రహ్మం, మల్లేశ్వర రావు, సుహాసిని, బొబ్బిలి మల్లేశ్వరి తదితర ఔత్సాహిక గాయనీ గాయకులు వివిధ సినిమాల్లోని పాటలు పాడి ప్రేక్షకుల్ని అలరించారు. మహంతి రమణారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఘంటసాల చిత్రపటానికి కార్యక్రమంలో పాల్గొన్న గాయనీ గాయకులు.. ముఖ్య అతిథి, నిర్వాహకులతో పాటు గాయకులు చంద్రశేఖర్, గుమ్మడి మోహనరావు, ఆర్. మధుసూదన్ రావు, శ్యాంప్రసాద్ తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. ట్రాక్స్: మల్లేశ్వరి (గుంటూరు), సౌండ్: బ్రూస్ లీ.

రసమయ సంగీత విభావరి...

విజయవాడ : "ఇందిరా ఈవెంట్స్" బి.ఎస్.మెలోడీస్ ఆధ్వర్యంలో ఆశీష్ స్టూడియోస్ లో బుధవారం రాత్రి రసమయ సంగీత విభావరి (కరోకే) ఆహ్లాదంగా జరిగింది. బాలాజీ కుమార్, సీతాదేవి, పి.వి.దుర్గ, విశ్వనాథ్, లక్ష్మణ్ నాయక్ తదితర ఔత్సాహిక గాయనీ గాయకులు వివిధ సినిమాల్లోని హిట్ సాంగ్స్ పాడి ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నారు. ట్రాక్స్: మున్నా.

పలు అభివృద్ధి పనులకు యార్లగడ్డ శంకుస్థాపన

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : ప్రజల ఆకాంక్షల మేరకు గన్నవరాన్ని అభివద్ధి చేస్తానని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. విజయవాడ రూరల్ మండలం అంబాపురం గ్రామంలో బుధవారం ఉదయం పలు అభివద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో యార్లగడ్డ పాల్గొన్నారు. రూ.78 లక్షల డి.ఎం.ఎఫ్.టి నిధులతో 1.28 లక్షల లీటర్ల సామర్థ్యంగల వాటర్ ట్యాంక్ నిర్మాణానికి, రూ.6 లక్షలు గ్రామపంచాయతీ నిధులు, రూ. 6లక్షల మండల పరిషత్ నిధులతో చేపట్టిన క్రికెట్ బాక్స్ నిర్మాణానికి, రూ.20.60 లక్షల మండల పరిషత్ నిధులతో చేపట్టిన ఐదు సిమెంట్ రోడ్లకు వెంకట్రావ్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో యార్లగడ్డ మాట్లాడుతూ పి.నైనవరం గ్రామంలో కష్ణా యూనివర్సిటీ పీజీ సెంటర్ ఏర్పాటుకు ఇప్పటికే ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మించాలని స్థానికుల విజ్ఞప్తి చేయగా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, టిడిపి మండల అధ్యక్షులు గొడ్డళ్ల చిన్న రామారావు, గ్రామ సర్పంచ్ గండికోట సీతయ్య, మాజీ ఎంపీపీ తోడేటి రూబెన్, ఎంపీటీసీ జోగా శివకుమారి పాల్గొన్నారు

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి : జెసి

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : ఖరీఫ్ సీజన్ (2025 - 26)కు సంబంధించి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అధికారులను ఆదేశించారు. విజయవాడ రూరల్ మండలం నున్నలో ఆమె బుధవారం పర్యటించారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. రైతులతో మాట్లాడి ధాన్యాన్ని విక్రయించడంలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రైతులు మద్దతు ధరకు రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యాన్ని విక్రయించుకోవాలని, దళారులను ఎట్టిపరిస్థితుల్లోనూ నమ్మవద్దని పేర్కొన్నారు. జిల్లాలో 150 రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నాయన్నారు. వాతావరణం మబ్బు పట్టి ఉన్నందున కల్లాల్లో ధాన్యాన్ని యుద్ధప్రాతిపదికన కొనుగోలు చేయడంతోపాటు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నామని చెప్పారు. ధాన్యం తడవకుండా ముందస్తు చర్యగా 2,200 టార్పాలిన్లను పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

బిపిఎస్, ఎల్‌ఆర్‌ఎస్ అమలు పురోగతిపై విఎంసి సమీక్ష

ప్రజాశక్తి - విజయవాడ : పట్టణ అభివద్ధి కార్యక్రమాలు, టౌన్‌ప్లానింగ్ విభాగం పనితీరుపై బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రధాన నగర ప్రణాళికాధికారి కె.సంజయ్ రత్నకుమార్ విభాగాధికారులకు పలు కీలక సూచనలు జారీ చేశారు. బీపీఎస్, ఎల్‌ఆర్‌ఎస్ అమలు పురోగతి, పీజీఆర్‌ఎస్ దరఖాస్తుల పరిష్కారం, డిస్‌ప్లే పరికరాల ఫేజు జీవో అమలు, టీడీఆర్ ఫైళ్ల పరిశీలన, ఆర్‌డీపీలు సిద్ధం వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు మోహన్ బాబు, రాంబాబు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణకు సూచనలు

విజయవాడ : అగ్ని ప్రమాదాల నివారణకు బుధవారం డి-అడ్రస్ మాల్, బందర్ రోడ్డులో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మల్యాద్రి, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కె.నరేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

మహారాజశ్రీ 10వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టు మరియు SC.ST. కోర్టు రాజమహేంద్రవరం

M.V.O.P.No. 624/2024

Between:-
Kandikatla Chittibabu ...**Petitioner**
And
Kutadi Krupamayudu and Others ...**Respondetns**

R2. Mohammed Sadiq, S/o. Mohammed Afscr, Age,Not Known, R/o.D.No.8-10-20/A, Abdulrahk, Vijayawada-520001 (Owner of Pulsar Motor cycle B.No.APQW 2956)

పై నంబరు 2వ పిటిషన్‌లో రెస్పాండెంట్ అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్య పూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 13-12-2025 సం॥రం** తేదీ ఉదయం **10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టువారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

ఎన్.వెంకటరాజు
అడ్వకేట్
రాజమండ్రి
రాజమండ్రి 03-12-2025
సెల్.9866733542

CHANGE OF SURNAME

NALLAGALLA NAGA LAKSHMI RATNA MANJULA (Old Name) resident at-LOTUS LANDMARK SECTOR-1, Road No. 8. Plot No.25, Kedareswarpeta, Vijayawada (URBAN) N.T.R District Andhra Pradesh-520003 India.

Henceforth I Changed My surname to **NALLAJALLA NAGA LAKSHMI RATNA MANJULA**, (New Name) hereafter My Full name is Known As **NALLAJALLA NAGA LAKSHMI RATNA MANJULA** New Name) W/o. NALLAJALLA VEERA NARAYANA MURTY

ఆర్థిక నైపుణ్యాలతో ఉపాధి

సిఎ కోర్సుపై అవగాహనలో వక్తలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రపంచ అతిపెద్ద ఆర్థికశక్తిగా 40 ట్రిలియన్ డాలర్లతో భారత్ ఎదిగే క్రమంలో దేశవ్యాప్తంగా మానవ వనరులకు, నైపుణ్యాలకు ఎనలేని గిరాకీ ఏర్పడుతోందని చిత్రగుప్త అకౌంటింగ్ సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్, ట్రూలైన్ ప్రాజెక్ట్స్ చీఫ్ ఫైనాన్స్ ఆఫీసర్ జి.వి.ఎస్. సందీప్ అన్నారు. పి.బి. సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కామర్స్ విభాగం బుధవారం కళాశాల వెబినార్ హాలులో ఏర్పాటు చేసింది.

మహారాజశ్రీ ప్రొద్దుటూరు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు

E.P.No. 31/2025
O.S.No. 139/2012

ఇమ్మడి శెట్టి శీతారాములు, S/o సత్యనారాయణ, హిందూ, 59 సం॥, వి.వి.రెడ్డి నగర్, యర్రగుంట్ల, సెల్: 94409 07139. **...పిటిషనర్లు/D.Hr.**

Vs

సానంరెడ్డి శేషారెడ్డి, S/o చిన్నప్పరెడ్డి, హిందూ, 62 సం॥లు, రిటైర్డ్ ఉద్యోగి, సివిల్ ఇంజనీర్, APGENCO విద్యుత్ సౌద, గుండాల, విజయవాడ, క్రిష్ణా జిల్లా. **...రెస్పాండెంట్/J.Dr.**

RULE 52 NOTICE

పై నెంబరు E.P.ని E.P.షెడ్యూలు దాఖల మొత్తంను జప్తి చేయకోరి J.Dr. అయిన నీ పైన దాఖలు చేసివున్నారు. అట్టి E.P. నందు నీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల 22.12.2025వ తేదీన ఉదయం 10.30 గం॥లకు స్వయంగా కానీ లాయరు గారి ద్వారా కానీ హాజరై తెలుపుకొనవలెను. లేనిచో నీ పరోక్షమున ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

వాయిదా తేది: 22.12.2025

//By Order of the Court//

ఎన్.వి.వరప్రసాద్,
అడ్వోకేటు, ప్రొద్దుటూరు.

IN THE HONOURABLE COURT OF THE 3rd ADDL DISTRICT JUDGE CUM MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL AT SRIKAKULAM.(FAMILY COURT)
M.V.O.P. No: 215/2022

Between:-
Uppada Narisinga Rao ----Petitioner
And:-
Dasari Sekhar & Others ----Respondents

To,
R-2: Vallurupalli Vijaya Krishna, S/o Lakshmanarao, aged about 50 years, Hindu, Owner of crime vehicle i.e., Tourist Bus No.AP-27Y-7211, resident of Door No.40-9-72, Central Bank Street, near Benz Circle, Kalanagar,, Vijayawada Urban, Krishna District.

Please take notice that the above matter stands posted on **10-12-2025** for your appearance before the court, therefore you are hereby directed to appear before the Honorable court on **10-12-2025 at 10.30 A.M.** either in person or through an Advocate, failing which the matter will be decided in your absence.

K. SRINIVASA RAO
U. TIRUMALA RAO
ADVOCATES, SRIKAKULAM,

మహారాజశ్రీ కైకలూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS.No:162/2018

Between:-
Intinapalli Nagamani, W/o Late Srinu, R/o D.No:3/75, Atapaka Village, Kaikaluru Mandal krha (DT), (Eluru DT.) మరొకరు ... వాదులు

And

To:
D-4 :- సత్తెనపల్లి రాంబాబు, S/o:లేటు వీరస్వామి గౌడగూడెం, ఆలపాడు గ్రామము, కైకలూరు మండలం, కృష్ణాజిల్లా. ... ప్రతివాది

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను అమలు కానందున శ్రీకోర్టువారు పేపరు ప్రకటనకు ఉతర్వులు ఇచ్చి యున్నారు. ది. 15-12-2025 వాయిదా అయి ఉన్నది. కావున సదరు వాయిదా రోజు ఉదయం గం॥ 10.30 ని॥ లకు మీరు స్వయంగా గాని న్యాయవాది గారి ద్వారాగాని పైకోర్టువారి ఎదుట హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీకు పరోక్షమున విచారించి తీర్మానించ బడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

(శ్రీకోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)

వాయిదాతేది: 15-12-2025

ఇట్లు
T. Chantibabu,
P.Satyavati
వాది తరుపు న్యాయవాదులు

మహారాజశ్రీ విజయవాడ 1వ అదనపు జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు, విజయవాడ

E.P. 186/2025 in O.S. 1032/2019

బిట్వీన్ :
ఎద్దు సురేష్ ... డిహెచ్ఆర్
అండ్
కేశవదాసు ఆర్.హెచ్.విద్యాసాగర్ .... జెడిఆర్

టు,
కేశవదాసు ఆర్.హెచ్.విద్యాసాగర్, తండ్రి : పార్థసారధి, హిందూ, వయస్సు 54 సం॥లు, డోర్ నెం.13-418, రాజ ఎన్‌క్లేవ్, మణికంఠ నగర్, కళ్యాణమండపం రోడ్డు, కానూరు, విజయవాడ.

పై నెంబరు కేసులో మీకు శ్రీ కోర్టువారు అనేక పర్యాయములు నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేస్తూ వుండటంతో శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు పై నెంబరు కేసు పై చూపిన కోర్టునందు ది. 22-12-2025వ తేదీన వాయిదా అయివున్నది. ఆ రోజున మీకు స్వయంగా గానీ, మీ న్యాయవాది గారి ద్వారా గానీ పై చూపిన కోర్టునందు ఉదయం 10-30 గం.లకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వు మేరకు)

వాయిదాతేది : 22-12-2025

కె.అనంతబాబు,
సెల్ : 9848458237, 9346230495
పి.శాంతారామ్
సెల్ : 9866224410, 7013044463
అడ్వకేట్స్

ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటు అయినటువంటి గోరంట్ల సుప్రియ, భర్త : భాస్కర్, ప్లాట్ నెం. 76-3-5/28, ఆశ్రమం రోడ్డు, స్వాతి థియేటర్ దగ్గర, భవానీపురం, విజయవాడ-520012. నివాసి, ది. 28-11-2025 వ తేదీన నున్నలోని తన బంధువుల ఇంటికి వెళ్ళి తదుపరి సుమారు ఉదయం 11 గం.ల సమయంలో నల్లపాడు గ్రామంలో వున్న తన ఆస్తియొక్క లింకు డాక్యుమెంటు నెం.11505/2011, తేది: 14-12-2011 గల ఒరిజినల్ డాక్యుమెంటును జిరాక్స్ తీసుకు రావడం కోసం సంచిలో పెట్టుకుని నున్న సెంటర్‌లో వున్న జిరాక్స్ షాపుకు వెళ్ళి జిరాక్స్ తీయించుకొని, పైన తెలుపబడిన డాక్యుమెంట్ ఒరిజినల్ మరియు జిరాక్స్ సంచిలో పెట్టుకొని తిరిగి విజయవాడ వెళ్లుటకు బస్సు కోసం నున్న బస్టాప్‌కు వెళ్ళినారు. తదుపరి సంచిలో చూడగా పైన తెలుపబడిన ఒరిజినల్ డాక్యుమెంటు కనపడలేదు. వెంటనే దారి వెంబడి మరియు జిరాక్స్‌షాపులో విచారించగా ఎవరికీ కనపడలేదని తెలిపినారు. కావున పైన తెలుపబడిన డాక్యుమెంటు నెం. 11505/2011, తేది : 14-12-2011 నల్లపాడు సబ్ రిజిస్ట్రారు గల డాక్యుమెంటు ఎవరికైనా దొరికిన యెడల నాకుగానీ, నా క్లయింటు యొక్క పైన తెలుపబడిన అడ్రస్సుకు గానీ తెలుపగలరని ఇందుమూలంగా తెలియజేయు చున్నాము.

M. Parameswara Rao, B.Com., LL.B.,
Advocate,
D.No. 31-15-11, Katurivari Street,
Machavaram Down,
Vijayawada - 520 004.
Cell : 9390606066

మహరాజశ్రీ సివిల్ జడ్జి సీనియర్ డివిజన్, గుడివాడ వారి కోర్టులో

I.A.No.370/2025 In
I.A.No.352/2024 In
O.S.No.66/2015

Between:
మలిరెడ్డి సత్యనారాయణమ్మ గారి తరపున వారి G.P.A holder అయిన మలిరెడ్డి శ్రీనివాస రెడ్డి గారు ... పిటీషనర్/వాది

మరియు

గాదిరెడ్డి కుమార స్వామి రెడ్డి .. రెస్పాండెంట్/ప్రతివాది

పై నెంబరు దావాలో పిటీషనర్ I.A.No. 352/2024 ను పునరుద్ధరించవలసినదిగా I.A.No. 370/2025 నెంబరుగల Delay Condone పిటీషన్ ను దాఖలా చేసిఉన్నారు. సదరు పిటిషన్ మీ హాజరు నిమిత్తమై ది. 11.12.2025 న వాయిదా అయి వున్నది. కావున మీరు పై కోర్టువారి ఎదుట ది. 11.12.2025 న ఉదయం. గం.10.30 ని॥ లకు మీరు గాని లేదా మీ తరఫున న్యాయవాది ద్వారా గాని గౌ॥ సివిల్ జడ్జి సీనియర్ డివిజన్, గుడివాడ కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ వాదనను వినిపించుకో వలసినది. లేనియెడల మీ పరోక్షమున తీర్మానము చేయబడునని ఇందుమూలముగా తెలియచేయడ మైనది.

(గౌ॥ శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

గుడివాడ.
ది.2.12.2025

జొన్నలగడ్డ బాల కృష్ణ శాస్త్రి
పిటీషనర్ తరఫు న్యాయవాది
గుడివాడ-521301

పేద కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ఎనిమిదో వార్డుకు చెందిన పుల్లా రాంబాబు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. విషయం తెలుసుకున్న జనసేన మండల పార్టీ ప్రధాన కార్యదర్శ బచ్చు శ్రీహరి తండ్రిని కోల్పోయిన బాలికలకు అండగా ఉంటామని నియోజకవర్గ యువ నాయకులతో కలసి బుధవారం ఆ కుటుంబాన్ని సందర్శించి వెంకట్రాం చేతుల మీదుగా రూ 5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ఉపాధ్యక్షులు మట్టి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు బచ్చు వెంకట్ నాథ్ ప్రసాద్, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యాసం. చిట్టిబాబు, టిడిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, మోదుమూడి టిడిపి గ్రామ అధ్యక్షులు బచ్చు మల్లికార్జునరావు పాల్గొన్నారు.

నేడు కోడూరులో ప్రజాదర్బార్

ప్రజాశక్తి-కోడూరు : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమం ప్రజా దర్బార్ కోడూరులోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సుధా ప్రవీణ్ తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు విచ్చేసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. కోడూరు మండల ప్రజలు ఈ కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ కోరారు.

సొమ్మును వడ్డీతో సహా చెల్లించాలని తీర్పు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : సహారా ఇండియాలో స్కీం ద్వారా 20 నెలలు డిపాజిట్ చేసిన 52, 000 రూపాయలను ఆరు శాతం వడ్డీతో 2,000 రూపాయలు కోర్టు ఖర్చులతో సహా చెల్లించాలని మచిలీపట్నం సహారా ఇండియా బ్రాంచ్ మేనేజర్‌ను ఆదేశిస్తూ కష్ణాజిల్లా పర్మనెంట్ లోక్అదాలత్ ఫర్ పబ్లిక్ యూటిలిటీ సర్వీసెస్ చైర్మన్ ఓ. నరసింహారావు తీర్పు చెప్పారు. మచిలీపట్నం గోపాల్ నగర్ కు చెందిన షేక్ సలీం 2019 ఏప్రిల్ 15వ తేదీన మచిలీపట్నం సహారా ఇండియా వారి సంస్థలో 20 వాయిదాలు ద్వారా రోజోనా స్కీం లో 52,000 చెల్లించారు. స్కీము పూర్తయిన పూర్తి సహారా ఇండియా వారు వినియోగదారులకు డబ్బు తిరిగి చెల్లించలేదు. వినియోగదారుడు లీగల్ నోటీసు పంపిన సహారా ఇండియా అధికారులు స్పందించలేదు. వినియోగదారుడు షేక్ సలీం సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ ద్వారా కష్ణాజిల్లా పర్మనెంట్ లోకాదాలత్లో కేసు దాఖలు చేశారు. లోక్ అదాలతో జారీ చేసిన నోటీసుకు కూడా సహారా ఇండియా అధికారులు స్పందించలేదు. పర్మినెంట్ లోకాదాలతో వినియో గదారుడి కేసు డాక్యుమెంట్స్ పరిశీలించి వినియోగదారులు వాదన తో ఏకీభవిస్తూ వినియోగదారుడు చెల్లించిన 52,000 ను 6 శాతం వడ్డీతో 2022 ఫిబ్రవరి 25 నుండి చెల్లించాలని అదనంగా 2,000 రూపాయలు పిటిషన్ ఖర్చు నిమిత్తం చెల్లించాలని ఆదేశిస్తూ తీర్పు చెప్పారు.

నూతన ఫ్యాక్టరీ డిపో ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ : యువత మేకి న్ ఇండియా స్ఫూర్తితో పురోగమించడం మంచి పరిణామాన్ని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి పెద్ద ప్రసాద్ అన్నారు. బుధవారం అవనిగడ్డలోని జంగా కృష్ణకిషోర్, జంగా దాస్, జంగా రవికిరణ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన బ్లూ వెయిట్ ఫ్యాక్టరీ డిపో ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్, బ్లూ వెయిట్ సేల్స్ డిపో,నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రాం క్యాష్ కౌంటర్ ప్రారంభించారు..ఈ సందర్భంగా నిర్వాహకులు తదితరులను ఘనంగా సత్కరించారు.

పెంచలయ్య హత్య కేసు నిందితులను శిక్షించాలని నిరసన

కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కంకిపాడు : నెల్లూరు జిల్లాకు చెందిన ప్రజానాట్యమండలి కళాకారుడు పెంచలయ్యను గంజాయి గుండాలు అతి దారుణంగా హత్య చేయటం అత్యంత దారుణమని, హత్యకు కారణమైన వారిని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని కోరుతూ మహిళా సంఘం, ప్రజానాట్యమండలి, ఎస్పీ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో యనమలకుదురు గ్రామంలో బుధవారం కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన చేశారు. ఈసందర్భంగా ప్రజానాట్య మండలి కృష్ణా జిల్లా కార్యదర్శి షేక్ కాశీం మాట్లాడుతూ రాష్ట్రంలో గంజాయిని అరికట్టడంలో కూటమి ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు షేక్ మస్తాన్వలి, మహిళా సంఘం నాయకురాలు షేక్ వలీబి, ప్రజానాట్యమండలి కళాకారుడు పల్లా చినపాపారావు, మాధవ, షేక్ బాబు పాల్గొన్నారు

వినతిపత్రం అందిస్తున్న మాజీ ఎంఎల్ఎ కైలే అనిల్‌కుమార్

ధాన్యం రైతులను ఆదుకోవాలని వినతి

ప్రజాశక్తి-మొవ్వ : దిత్వా తుఫాను మూలంగా కురుస్తున్న వర్షపు జల్లులకు రైతులు నష్టపోకుండా యుద్ధ ప్రాతిపదికన ఆదుకోవాలని, ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని పామర్రు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే అనిల్ కుమార్ మొవ్వ తహసిల్దార్ కే మస్తాన్‌ను కోరుతూ బుధవారం వినతిపత్రం అందజేశారు. ధాన్యానికి గిట్టుబాటు ధర లేక, పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం సకాలంలో కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు, నాయకులు మంద శ్రీనివాసరెడ్డి, రాజులపాటి మురళి, సమ్మెట ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లల్లేరు :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ మాజీ స్టేట్ ఉపాధ్యక్షులు జాన్ బెన్నీ లింగం మండలంలోని వేమవరం ధాన్యం రైతుల సమస్యలను బుధవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ధాన్యం మొలక వచ్చి కొనుగోలు లేక ఇబ్బందులు పడుతున్న రైతుల పరిస్థితిని తాడంకి మహాలక్ష్మయ్య, పరస వెంకటేశ్వరరావు వంటి పలువురు రైతులు ఆయనకు వివరించారు. జాన్ బెన్నీ లింగం మాట్లాడుతూ మొలక వచ్చిన ధాన్యం కూడా ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. వైఎస్ఆర్సిపి నాయకులు నిడుమోలు పెద్దులు (ఎస్.సి. బైండ్లా) తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల 'రైతన్నా మీకోసం'

పెదపులిపాకలో రైతులకు పోషకాలు అందిస్తున్న ఎంఎల్ఎ బోడేప్రసాద్

ప్రజాశక్తి-కంకిపాడు : పెనమలూరు మండలం పెదపులిపాక గ్రామంలో రైతన్నా నీకోసం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం రైతులతో ముఖాముఖి సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించిన విధంగా రైతులు, ప్రధాన సాగుతో పాటు, అంతర పంటల సాగు ద్వారా మరింత దిగుబడి సాధించి ఆర్థిక ప్రయోజనాలు పొందాలన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ద్వారా భూమి సారవంతానికి సంబంధించి పోషకాలను అందించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** రైతన్నలకు భరోసాగా కూటమి ప్రభుత్వం అన్నివేళలా ఉంటుందని ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు తెలిపారు. బుధవారం మండల పరిధిలోని మోదుమూడి పరిసర ప్రాంతాల్లో రైతన్నమీకోసం కార్యక్రమం నిర్వహించారు. గ్రామ రైతు సేవ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో రైతుల శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశపెట్టిన పంచ సూత్రాల వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ జయప్రద, నాగాయలంక మండల అగ్రికల్చర్ అధికారి, అవనిగడ్డ మండల ఏవో శుభహారిక, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** రైతాంగానికి కూటమి ప్రభుత్వం అన్నివేళలా భరోసాగా ఉంటుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. బుధవారం గుడివాడ రూరల్ మండలం మోటూరు పరిసర గ్రామాల్లో 'రైతన్నా మీకోసం' కార్యక్రమాన్ని కూటమి నేతలతో కలిసి వెనిగండ్ల రాము నిర్వహించారు. జనసేన ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, నాయకులు చీకటి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు :** మండలంలోని పెద్ద ఆవుటపల్లి గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో "రైతన్న మీకోసం" వర్క్ షాప్ బుదవారం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అడిషనల్ డైరెక్టర్ వివి విజయలక్ష్మి, గన్నవరం ఎ.డి.ఏ ఎ. సునీల్, వ్యవసాయ శాఖ అధికారులు, ఏఎంసి వైస్ చైర్మన్ కొండేటి వెంకటేశ్వరరావు, వెటర్నరీ డాక్టర్లు, లైన్ శాఖల అధికారులు, రైతులు, గన్నవరం వెటర్నరీ కాలేజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ రైతులు భాగస్వామ్యంతో రాబోయే ఖరీఫ్-రబీ కాలాలకు సమగ్ర ప్రణాళిక తయారు చేయాలని సూచించారు.

ఆటో మ్యూటేషన్ సులభతరం : మున్సిపల్ కమిషనర్

ప్రజాశక్తి - గుడివాడ : రాష్ట్ర ప్రభుత్వం పట్టణ ప్రజల సౌలభ్యం కొరకు గుడివాడ పురపాలక సంఘ పరిధిలో ఆటో మ్యూటేషన్ (రిజిస్ట్రేషన్ సమయంలోనే ఇంటి పన్ను పేరు మార్పు) ప్రవేశపెట్టినట్లు మున్సిపల్ కమిషనర్ మనోహర్ తెలిపారు. మున్సిపల్ కార్యాల యంలో బుధవారం మున్సిపల్ వివిధ శాఖల అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ళు, ఖాళీస్థలములకు సంబంధించి రిజిస్ట్రేషన్లు జరుగునపుడు రిజిస్ట్రేషన్ ఫీజుతో పాటుగా ఇంటి పన్ను పేరు మార్పునకు సంబంధించిన మ్యూటేషన్ ఫీజు కూడా చెల్లించాలన్నారు. రిజిస్ట్రేషన్ పురపాలక సంఘ రికార్డులలో ఇంటిపన్ను పేరు మార్పు ఒకే సారి పొందవచ్చన్నారు. పట్టణ ప్రజలు రిజిస్ట్రేషన్ సమయములో మీ ఆస్థిపన్ను అసెస్మెంట్ నెంబరును విధిగా రిజిస్టర్ ఆఫీసులో తెలియజేయలన్నారు.

ఉరేసుకొని టెన్త్ విద్యార్థి ఆత్మహత్య

యశ్వంత్ (ఫైల్)

ప్రజాశక్తి-పామర్రు : పామర్రు శివారు యడదిబ్బ గ్రామంలో ఉరివేసుకుని పదవ తరగతి విద్యార్థి కైలే యశ్వంత్ (15) బుధవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. యశ్వంత్ మృతిపై అతని తండ్రి రాజేష్ స్థానిక స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. పామర్రు జమీదగ్గ మిల్లి హైస్కూల్లో 10వ తరగతి చదువుతున్న యశ్వంత్ కుక్కను కొట్టడానికి పక్కింటికి వెళితే ఇంట్లో డబ్బులు రూ.1500 తీశాడని ఆ ఇంటి వ్యక్తి యశ్వంత్‌పై నింద వేశాడని మా ఇంట్లో ఏదిపోయినా నీదే బాధ్యత అని బెదిరించడంతో తన కుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడని యశ్వంత్ తండ్రి రాజేష్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ఎస్ఐ వి. రాజేంద్రప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు తెలిపారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-పామర్రు : మండల పరిధిలోని నిభానుపూడి గ్రామం వద్ద నాగలేరు కాలువ వంతెన కింద గుర్తు తెలియని సుమారు 45 సంవత్సరాలు వయసు కలిగి ధరించి ఉన్న పురుషుని మృతదేహం లభ్యమైంది. వీఆర్వో ఇచ్చిన సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని బయటకు తీసి కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు, సమాచారం ఉన్నవారు స్థానిక స్టేషన్లో సంప్రదించాలని పామర్రు ఎస్సై వి.రాజేంద్రప్రసాద్ బుధవారం తెలిపారు.

ఆటో కార్మికుడు మృతికి సంతాపం

పవన్ కుమార్ (ఫైల్)

ప్రజాశక్తి-పామర్రు : పామర్రు స్టార్ ఆటో యూనియన్ సభ్యుడు నిమ్మగడ్డ పవన్ కుమార్ (చౌదరి)39 అనారోగ్యంతో మృతి చెందాడు. అయ్యప్ప మాల ధరించిన పవన్ కుమార్ గత పది రోజుల క్రితం శబరిమలైకు వెళ్ళాడు. అక్కడ అనారోగ్యం కావడంతో సమాచారం అందుకున్న స్నేహితులు అతన్ని అక్కడ నుండి వైద్య సేవల నిమిత్తం గుంటూరులోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. చికిత్స పొందుతూ బుధవారం తుదిశ్వాస విడిచాడు. పవన్ కుమార్ మృతి పట్ల ఆటో యూనియన్ ప్రెసిడెంట్ కొడమంచిలి ప్రసాదు యూనియన్ సభ్యులు తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

చల్లా రాజుకు ఘన నివాళి

ప్రజాశక్తి-ఉంగుటూరు -(గన్నవరం) : టిడిపి అభివద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తున్న చల్లా రాజు ఆకస్మిక మరణం బాధాకరమని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే వెంకట్రావు విచారం వ్యక్తం చేశారు. గన్నవరం మండలం చిన్నావుటపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు చల్లా రాజు (45)ను మంగళవారం రాత్రి చిన్నావుటపల్లి పిన్నమనేని వైద్యశాల వద్ద జాతీయ రహదారిపై గుర్తుతెలియని వాహనం ఢీకొని తీవ్రగాయాల పాలై దుర్మరణం చెందారు. రాజు మరణ వార్త తెలుసుకున్న ఎమ్మెల్యే యార్లగడ్డ బుధవారం ఉదయం చిన్నఆవుటపల్లి చేరుకొని రాజు మృతదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, టిడిపి నాయకులు మేడేపల్లి రమ బోడపాటి రవి తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

5 నుండి ఫల, పుష్ప ప్రదర్శన

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఈ నెల 5 నుండి 8వ తేదీ వరకు నగరంలోని సిద్ధార్థ హోటల్ మేనేజ్మెంట్ కళాశాలలో ఫల, పుష్ప ప్రదర్శన నిర్వహించనున్నట్లు రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు సూరపనేని ఉషారాణి తెలిపారు. నగరంలోని సిద్ధార్థ హోటల్ మేనేజ్మెంట్ కళాశాలలో ఫల, పుష్ప ప్రదర్శనకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ సొసైటీ ఆధ్వర్యంలో ఇప్పటివరకు ఏడు ప్రదర్శనలు విజయవంతంగా నిర్వహించామన్నారు. ఈ ప్రదర్శనలో దేశంలోని వివిధ ప్రాంతాల నుండి పూల మొక్కలు, వైవిధ్య భరితమైన పుష్పాలు ప్రదర్శనగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వందకు పైగా స్టాల్స్ ఏర్పాటు చేశామని పుష్ప ప్రదర్శనతో పేటు వివిధ రకాలైన పండ్ల మొక్కలు కూడా ప్రదర్శనగా ఏర్పాటు చేస్తామన్నారు. ఢిల్లీకి చెందిన ప్రముఖ బోన్సాయ్ ఆర్టిస్ట్ ఆధ్వర్యంలో బోన్సాయ్ మొక్కల ప్రదర్శనతో పాటు బోన్సాయ్ మొక్కల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియచేస్తారని అన్నారు. ఇందులో భాగంగానే ప్రకృతి పట్ల, మొక్కల పట్ల విద్యార్థులకు ఆసక్తి కలిగించాలనే ఉద్దేశంతో పాఠశాల విద్యార్థులకు నాలుగు రోజుల పాటు వివిధ అంశాలలో పోటీలను నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రదర్శన నాలుగు రోజుల పాటు ఉదయం 9 నుండి సాయంత్రం 9 గంటల వరకు ఉంటుందన్నారు. 5వ తేదీ ఉదయం ఫల, పుష్ప ప్రదర్శనను రాష్ట్ర మంత్రి నారాయణ, వి.అనిత ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి ఘంటసాల లక్ష్మి, స్వామి, పద్మ ప్రియ, సీతా మహాలక్ష్మి, అఖిల తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఫుట్‌బాల్ పోటీలు

ప్రజాశక్తి-మైలవరం: స్థానిక లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో జేఎన్టీయూ కాకినాడ సెంట్రల్ జోన్ ఫుట్బాల్ ఇంటర్ కాలేజీ పోటీలు బుధవారంతో ముగిశాయి. జేఎన్టీయూ కాకినాడకు చెందిన 11 ఇంజనీరింగ్ కళాశాలల టీములు పాల్గొన్నట్లు ఎల్బీఆర్ సీఈ కళాశాల ప్రిన్సిపాల్ అప్పారావు తెలిపారు. ప్రథమ స్థానం వికర్ సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ విజయవాడ, సర్ సిఆర్ రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఏలూరు ద్వితీయ స్థానం సాధించారన్నారు. విజేతలకు లక్కిరెడ్డి బాల్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల హానరరీ ఛైర్మన్ లక్కిరెడ్డి జయప్రకాశ్ రెడ్డి, ప్రెసిడెంట్ జి శ్రీనివాస్ రెడ్డి, సెలక్షన్ కమిటీ సభ్యులు శ్రీనివాస్, ఎల్.కృష్ణారెడ్డిలు మెడల్సును అందజేశారు.

రామనాథంకు నివాళి

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: అనిగండ్లపాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నెల్లూరి రామనాథం బుధవారం మరణించారు. రామనాథం భౌతికకాయాన్ని నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు

నాగేశ్వరరావు, రాష్ట్ర ఎంపీపీ సంఘాల అధ్యక్షులు మార్కపూడి గాంధీ, జడ్పిటిసి సభ్యులు పూట్ల నాగమణి - నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు కొత్తపల్లి పెంటయ్య, జిల్లా కార్యదర్శి మాతంగి నాగబాబు, గ్రామ అధ్యక్షులు ఉన్నం శ్రీనివాసరావు తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

రాయల్ డ్రింకింగ్ వాటర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: రాయల్ ఛాలెంజ్ ప్యాక్డ్ డ్రింకింగ్ వాటర్ నూతన ఉత్పత్తులు ప్రారంభించినట్లు సంస్థ మార్కెటింగ్ హెడ్ వరుణ్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు తెలిపారు. డ్రింకింగ్ వాటర్ ప్రారంభం సందర్భంగా 'మై నహీ తో కౌన్ బి'తో నూతన ప్రచారం ప్రారంభించినట్లు తెలిపారు. నూతన ప్రచారం ద్వారా అన్ని వర్గాల వారికి వీటిని పరిచయం చేస్తున్నామన్నారు.

యార్లగడ్డ జోయాకు పరామర్శ

ప్రజాశక్తి-చందర్లపాడు: మండల కేంద్రమైన చందర్లపాడు గ్రామంలో ఉంటున్న సిపిఎం సీనియర్ నాయకురాలు యార్లగడ్డ

జోయాను సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ, సిఐటియు నాయకులు నిరంజన్ బుధవారం పరామర్శించారు. జోయా కొంతకాలం నుంచి అనారోగ్యంగా ఉన్నారు. ఈ సందర్భంగా నాయకులు ఆమె ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ డివిజన్ కార్యదర్శి కె.గోపాల్, అరిగెల చిన్న శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కుర్చీలు, ప్లేట్లు వితరణ

ప్రజాశక్తి-చందర్లపాడు: వాసిరెడ్డి కోటయ్య మెమోరియల్ ఉన్నత పాఠశాలలో బుధవారం పాఠశాల పూర్వ విద్యార్థులు 80 ఫైబర్ కుర్చీలు, 350 మంది విద్యార్థులకు ప్లేట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.శ్రీలతకు అందజేశారు. అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోలి ప్రసాద్, వెంకటేశ్వరరావు, ఆలూరు హనుమంతరావు, ముక్కపాటి శ్రీనివాసరావు, శివనాగేశ్వరరావు, గిరివరప్రసాద్ పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

ఏపి ఎన్‌జిఒ సంఘం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఏపి ఎన్జిఓ సంఘం ప్రభుత్వంతో జరిపిన చర్చల ఫలితంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో అడుగులు ముందుకు పడుతున్నాయని ఎన్జిఓ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డి.సత్యనారాయణరెడ్డి అన్నారు. గాంధీనగర్‌లోని ఎన్జీవో హోమ్‌లో బుధవారం జరిగిన నగర శాఖ సర్వసభ్య సమావేశంలో సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల ఐక్యమత్యమే సంఘానికి బలం అన్నారు. ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు దాదాపు 31 వేల కోట్ల బకాయిలను చెల్లించాల్సి తరుణంలో రాష్ట్ర నాయకత్వం ప్రభుత్వం పై తీసుకువచ్చిన ఒత్తిడి కారణంగా ఉద్యోగులకు సంబంధించి కొంత మేరకు చెల్లింపులు జరిగాయన్నారు. పిఆర్‌సి కమిషనర్ నియామకం విషయంలో త్వరలో నిర్ణయం తీసుకుంటామని సిఎం ప్రకటించడం అభినందనీయమన్నారు. జిల్లా కార్యదర్శి పి.రమేష్ మాట్లాడుతూ కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు సంక్షేమ పథకాలను వర్తింపచేసేలా చర్యలు తీసుకునేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చామన్నారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్లు అమలు చేసి ఉద్యోగోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో అపరిష్కృత సమస్యలకు పరిష్కారం సాధించే దిశగా ఏపీఎన్జీవో కార్యాచరణ ఉంటుందన్నారు. నగర అధ్యక్షుడు సివిఆర్ ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై రాష్ట్ర సంఘం చేపట్టే ప్రతి కార్యాచరణకు విజయవాడ నగరం నుండే నాంది పలుకుతుందన్నారు. అనంతరం కో ఆపరేటివ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన నగర శాఖ సహాధ్యక్షులు పి.రాజశేఖర్‌ను ఘనం గా సన్మానించారు. సమావేశంలో జిల్లా సహాధ్యక్షులు వేమూరి ప్రసాద్, కోశాధికారి బి.సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు ఎం.రాజబాబు, డి.విశ్వనాథ్, వి.నాగార్జున, కె.శివలీల, నగర కార్యవర్గ సభ్యులు పి.రాజశేఖర్, డిఎస్ఎన్ శ్రీనివాస్, సిహెచ్ మధుసూదనరావు, కాసిం సాహేబ్, గణేష్ విద్యాసాగర్, బి.విజయశ్రీ, శివశంకర్ పాల్గొన్నారు.

5న ఉచిత వైద్యశిబిరం

విజయవాడ: నవజీవన్ బాల భవన్, డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు నవజీవన్ ప్రోగ్రామ్ మేనేజర్ గోళ్లమూడి శేఖర్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. కానూరులోని అంబేద్కర్ నగర్ హరిజనవాడలోని ఆర్‌సిఎం చర్చి ప్రాంగణంలో ఉదయం 9 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించే వైద్య శిబిరంలో జనరల్ వైద్యులు, నేత్ర వైద్యులు, పళ్ళ, ఎముకలు, కీళ్ల వైద్యులు పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. బీపీ, షుగర్ మరియు గుండెకు సంబంధించిన ఈసిజీ పరీక్షలు ఉచితంగా చేసి మందులు అందజేయనున్నట్లు తెలిపారు.

వీధిలైట్లు ఏర్పాటు

ప్రజాశక్తి-ఏ.కొండూరు: రామచంద్రాపురంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో గ్రామస్తులు చేసిన ఆందోళనకు అధికారులు స్పందించారు. బుధవారం సచివాలయం సిబ్బంది వీధిలైట్లు వెలగని స్తంభాలకు లైట్లు వేయించారు. 15 రోజుల వ్యవధిల్లో చేతి పంపులు బాగు చేయిస్తామని, కాలువలు తీయిస్తామని, రోడ్లను బాగుచేయిస్తామని అధికారులు సిపిఎం నాయకులకు హామీ ఇచ్చారు. హామీని గడువులోగా పూర్తి చేయకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని సిపిఎం మండల కార్యదర్శి ఆనందరావు హెచ్చరించారు.

నేత్రదానం

ప్రజాశక్తి-గంపలగూడెం: టౌనుకు చెందిన కంచర్ల భిక్షావతి (82) వయోభారంతో బుధవారం ఉదయం మృతిచెందారు. స్థానికంగా ఉన్న లైన్స్ క్లబ్ ప్రతినిధి గోగిరెడ్డి కృష్ణారెడ్డి అభ్యర్థన మేరకు కుటుంబ సభ్యులు మృతురాలి నేత్రాలను వితరణకై ఒప్పించారు. ఈ మేరకు విజయవాడ ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రి వైద్యులు నేత్రాలను సేకరించారు.

పంచసూత్రాలపై అవగాహన

ప్రజాశక్తి-తిరువూరు: మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో బుధవారం వ్యవసాయ అధికారిణి పద్మ రైతన్న మీకోసం వర్క్‌షాప్ నిర్వహించారు. పంచసూత్రాలను రైతులకు వివరించి, గ్రామాల లో నీటి వనరులు, యంత్ర పరికరాల లభ్యత, సాగు చేయదగిన భూమి, స్వంత భూమి కలిగిన రైతులు, కౌలురైతుల సంఖ్య, వర్షపాతం, స్టోరేజ్ సౌకర్యాలు, మార్కెట్ సదుపాయాలు భూసారం తదితర అంశాలను బట్టి రాబోయే మూడు సీజ న్లలో పండించే పంటల ప్రణాళికను తయారు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది ఎ.పవన్‌కళ్యాణ్, వెటర్నరీ అసిస్టెంట్ నాగేంద్రబాబు పాల్గొన్నారు.

పశువుల హాస్టళ్లు ఏర్పాటుపై చలసాని హర్షం

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోనూ పది లక్షల రూపాయల వ్యయంతో పశువుల హాస్టళ్లు ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం పట్ల కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు హర్షం వ్యక్తం చేశారు. వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చొరవ అభినందనీయమని అన్నారు. రాష్ట్రంలోని పాడి రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పశువుల సామూహిక నిర్వహణ ద్వారా పని, వ్యయ భారం తగ్గించుకోవడంతో పాటు, ఉత్తమ పశుపోషణ ద్వారా పశువుల ఆరోగ్యం మెరుగుపరచి, ఆదాయం పెంపొందించుకోవాలని చలసాని ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు.

అంతర్జాతీయ పోటీలకు 'ఎంవిఆర్' విద్యార్థి

ప్రజాశక్తి-కంచికచర్ల: జేఎన్టీయూ కాకినాడ పరిధిలో జరిగిన సెంట్రల్ జోన్ ఇంటర్ కాలేజ్ టోర్నమెంట్, యూనివర్సిటీ టీం సెలక్షన్స్‌లో ఎంవిఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ యు.ఏడుకొండలు తెలిపారు. ఈ నెల 2, 3 తేదీల్లో మైలవరం ఎల్బిఆర్‌సిఈలో జరిగిన ట్రైల్స్‌లో తమ కళాశాలకు చెందిన రెండో సంవత్సరం సిఎస్‌సి విద్యార్థి ఎస్.లక్ష్మీ

నరసింహస్వామి జేఎన్టీయూకే యూనివర్సిటీ ఫుట్‌బాల్ జట్టు ఎంపిక ట్రయల్స్‌లో చోటు సంపాదించడం తమ కాలేజీకి గర్వకారణమని ప్రిన్సిపాల్ తెలిపారు. కాలికట్ యూనివర్సిటీలో జరగనున్న అంతర్జాతీయ ఫుట్ బాల్ పోటీలలో జెఎన్టియుకె జట్టు తరపున తమ విద్యార్థి పాల్గొంటారని కాలేజీ ఛైర్మన్ ముత్తవరపు శ్రీనివాస్‌బాబు తెలిపారు.

విద్యార్థులు సేవా భావం అలవర్చుకోవాలి : యార్లగడ్డ

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: విద్యార్థి దశ నుంచే సేవాభావం అలవర్చుకోవాలని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సూచించారు. నగరంలోని కెబిఎన్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గత వారం రోజులుగా అంబాపురం, పి నైనవరం గ్రామాల్లో నిర్వహించిన ప్రత్యేక సేవ శిబిరాలు బుధవారంతో ముగిసాయి. ముగింపు కార్యక్రమంలో యార్లగడ్డ మాట్లాడుతూ విద్యా వ్యాప్తికి కేబీఎన్ కళాశాల పాలకవర్గం చేస్తున్న సేవలను కొనియాడారు. గత నెల 25వ తేదీన ప్రారంభమైన ఈ క్యాంప్ లో స్వచ్ఛభారత్, యాంటీ డ్రగ్స్, న్యాయ వ్యవస్థ, ఆరోగ్య సమస్యల పట్ల అవగాహన, పొల్యూషన్, ప్లాస్టిక్ వాడకం నివారణ పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించారన్నారు. ఉచిత మెగా వైద్య శిబిరంతో పాటు 200 మొక్కల పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమాల్లో ఎస్‌కేపివివి హిందూ హై స్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేషన్ అధికారి డాక్టర్ వి.నారాయణరావు, కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ వెంకటేశ్వరరావు, పివిఎ రమేష్, డాక్టర్ కె రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల

గుడివాడలో సుందరీకరణకు ప్రత్యేక చర్యలు : వెనిగండ్ల

ప్రజాశక్తి - గుడివాడ : కూటమి ప్రభుత్వంలో గుడివాడలో మార్పు కనిపించేలా అభివద్ధి పనులతో పాటు, పట్టణ సుందరీకరణ పనులు నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. బుధవారం పట్టణ సుందరీకరణ అభివృద్ధి పనులను అధికారులతో కలిసి ఎమ్మెల్యే రాము పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ సుందరీకరణలో భాగంగా అనేక ప్రాంతాల్లో బ్యూటీఫికేషన్ పనులు చేపట్టినట్లు తెలిపారు. నెహ్రూచౌక్, రాజబాపయ్యచౌక్‌తో పాటు, ప్రధాన కూడళ్లను అభివద్ధి చేస్తున్నామన్నారు. అశుభ్ర వాతావరణంతో ఉండే ఎజికె పాఠశాల వద్ద ఐలవ్ గుడివాడ నేమ్ బోర్డు, గ్రీనరీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. శిథిలావస్థకు చేరుకున్న పోస్ట్ ఆఫీస్ రోడ్డులోని ప్రధాన డ్రైన్‌ను అభివద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్. మనోహర్, ఎం.ఈ ప్రసాద్, పలువురు మున్సిపల్ అధికారులు, పాల్గొన్నారు.

పట్టాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

రైతులకు టార్పాలిన్ పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి-కంకిపాడు : పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్ ఆదేశానుసారం పోరంకి గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్ చైర్మన్ మంచినేని పరమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ధాన్యం వర్షాలకి తడవకుండా రైతులకు వాటర్ ప్రూఫ్ పట్టాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వం అన్నారు. రైతుల కళ్ళల్లో ఆనందం చూడ్డానికి, రైతులకు గిట్టుబాటు ధర రావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న కషి ఎనలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుర్గా మల్లేశ్వర స్వామి వారి పాలకమండలి సభ్యులు వెలగపూడి శంకర్ బాబు, తాడిగడప మునిసిపాలిటీ అధ్యక్షులు అనుమోలు ప్రభాకర్, రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామ ప్రసాద్ గౌడ్,రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పితా గోపీచంద్, క్లస్టర్ ఇంచార్జ్ యార్లగడ్డ సుచిత్ర, డివిజన్ అధ్యక్షురాలు సాయి సుధా పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గుచూపాలి : కలెక్టర్

ప్రజాశక్తి-ఉయ్యూరు : తక్కువ ఖర్చుతో కూడిన ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రైతులకు పిలుపు నిచ్చారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తూర్పు గోదావరి జిల్లా నల్లజర్ల గ్రామంలో రైతన్నా.. మీ కోసం కార్యక్రమంలో పాల్గొన్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఉయ్యూరు మండలం, గండిగుంట-2 రైతు సేవ కేంద్రం నుంచి స్థానిక రైతులతో కలిసి వర్చువల్ గా పాల్గొని కార్యక్రమాన్ని వీక్షించారు. కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ రైతులతో ముఖాముఖి మాట్లాడారు. రైతులు రసాయన ఎరువులు, పురుగు మందులను తగ్గించి, తక్కువ ఖర్చుతో కూడిన ప్రకతి వ్యవసాయం వైపు మళ్లాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం వల్ల అధిక ఆదాయం పొందవచ్చని, నేలఆరోగ్యంగా ఉంటుందని, పర్యావరణానికి మేలు జరుగుతుందన్నారు. ప్రకతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేసిన వరి పంట ప్రకతి వైపరీత్యాలను సైతం తట్టుకొని పడిపోకుండా నిలబ డుతుందని, దీని ద్వారా నష్టాలను అధిగమించ వచ్చని సోదాహరణంగా వివరించారు. ప్రకృతి వ్యవసా

రైతన్నా మీకోసంలో పాల్గొన్న కలెక్టర్ డికె బాలాజీ, తదితరులు

యానికి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని, రైతులను ఆ దిశగా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు ఆర్డీవో బీఎస్ హేలా షారోన్, మండల తహసిల్దారు సురేష్, మండల వ్యవసాయ అధికారి నిస్సీ గ్రేస్, పశుసంవర్ధక శాఖ ఏడి రామ్ శేఖర్, వెటర్నరీ డాక్టర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-ఉయ్యూరు : ప్రభుత్వ వైద్య కళాశాలలను పిపిపి విధానం నుండి వెనక్కి తీసుకోవాలని, డిగ్రీ పీజీ విద్యార్థులకు ఫీజు రియింబర్స్మెంట్ చెల్లించాలని, గతంలో ఉన్న పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్ సమరం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఉయ్యూరులోని నాగళ్ళ రాజేశ్వరమ్మ జానకి రామయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న ఎస్ఎఫ్ఐ 51వ మహాసభలో ఆయన మాట్లాడారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలని, కృష్ణా విశ్వవిద్యాలయంలో విద్యార్థుల వసతి గృహాన్ని మౌలిక వసతులతో త్వరగా పూర్తి చేయాలని, ఉయ్యూరులో గవర్నమెంట్ జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేయాలని, గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను జిల్లా వ్యాప్తంగా పూర్తిగా నిషేధించాలని,

ర్యాలీ నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సభ అనంతరం విద్యార్థులు ఉయ్యూరు సెంటర్లోని ప్రధాన రహదారి వెంట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ప్రేమ్ కుమార్ మండల కార్యదర్శి హారిక బి కీర్తి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణాజిల్లాలోని ప్రభుత్వ, జెడ్పీ, ఎంపీపీ, మున్సిపాలిటీ పాఠశాలల్లో 2025-26 విద్యాసంవత్సరానికి అకాడెమిక్ ఇన్‌స్ట్రక్టర్లను తాత్కాలిక ప్రాతిపదికన నియమించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డిఈఓ పివిజే. రామారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను సంబంధిత మండల వనరుల కేంద్రం (ఎంఆర్సీ)కి డిసెంబర్ 5 లోపు సమర్పించాలని సూచించారు. మచిలీపట్నం ఎంపిఎల్ హై స్కూల్ గిలకలదిండిలో ఎస్ఏ హిందీ, ఎంపిఎల్ హై స్కూల్ బందరుకోటలో ఎస్ఏ తెలుగు, ఎస్ఏ హిందీ, జిల్లా పరిషత్ హై స్కూల్ ఆకుమర్రులో ఎస్ఏ ఎస్ఎస్ పోస్టులకు అకాడెమిక్ ఇన్స్ట్రక్టర్ల దరఖాస్తులు స్వీకరించనున్నారన్నారు. అందిన దరఖాస్తులను పరిశీలించిన అనంతరం, మండల విద్యా అధికారులు వాటిని జిల్లా విద్యాధికారి కార్యాలయానికి పంపుతారని తెలిపారు. ఎంపిక పూర్తిగా మెరిట్ ఆధారంగా జరుగుతుందని, అకాడెమిక్, ప్రొఫెషనల్ అర్హత మార్కులకు 75:25 నిష్పత్తి వర్తిస్తుందన్నారు. స్థానిక గ్రామం/మండలానికి చెందిన అభ్యర్థులకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు వివరించారు. ఎంపిక ప్రక్రియను డిసెంబర్ ఏడవ తేదీలోపు పూర్తిచేయాలని, ఎంపికైన అకాడెమిక్ ఇన్స్ట్రక్టర్లు డిసెంబర్ ఎనిమిదవ తేదీ నుంచి విధుల్లో చేరాల్సి ఉంటుందన్నారు. సేవలు పూర్తిగా తాత్కాలికమైనవని, 2026 మే ఏడవ తేదీ వరకు మాత్రమే అమల్లో ఉంటాయని తెలిపారు. అకాడెమిక్ ఇన్స్ట్రక్టర్లకు ప్రతి నెలా స్కూల్ అసిస్టెంట్లకు రూ. 12,500, ఎస్జీటీలకు రూ.10 వేలు వేతనం చెల్లిస్తామన్నారు.

రేపు వైజెఆర్ డిఎంఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో జాబ్‌మేళా

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం మండలంలోని స్థానిక చిలకలపూడి వైజేఆర్ డిఎంఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 5న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్

టి. రవికుమార్ తెలిపారు. బుధవారం కళాశాలలోని ప్రిన్సిపాల్ ఛాంబర్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ వివిధ సంస్థలకు చెందిన 15 నుండి 18 కంపెనీలు ప్రతినిధులు పాల్గొంటారన్నారు. 2024 - 25 సంవత్సరంలో ఉత్తీర్ణులైన డిగ్రీ విద్యార్థులతో పాటు అంతకుముందు ఉత్తీర్ణులైన డిగ్రీ అభ్యర్థులు అందరూ ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చని తెలిపారు. టెక్నికల్ విద్యార్థులతో పాటు నాన్ టెక్నికల్ విద్యార్థులు కూడా పాల్గొనవచ్చున్నారు.ఉదయం 8 గంటల నుంచి అభ్యర్థులు తమ పేర్లు నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి నాగజ్యోతి, హెచ్ ఓ డి , ట్రైనింగ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ జె ఉదయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష తమలపాకులతో అర్చన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : కొండలమ్మ అమ్మవారి దేవస్థానం దత్తత దేవస్థానం అయిన రెడ్డిపాలెం గ్రామంలో ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో పంచామతములు పండ్ల రసములతో అభిషేకం, లక్ష తమలపాకులతో అర్చన బుధవారం జరిగింది. అనంతరం హనుమద్వ్రతం నిర్వహించారు. రెడ్డిపాలెం పరిసర గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి తమలపాకుల పూజ, హనుమద్వ్రతంలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి దేవస్థానము ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్‌రావు, కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు, ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీ ముంగమ్ ఆంజనేయులు, శ్రీ వడ్లమూడి రవీంద్రబాబు, కళ్ళేపల్లి సుగుణ శేఖర్ దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయస్థాయి ఖోఖో క్రీడలకు బాంధవిక ఎంపిక

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : తోట్లవల్లూరు గ్రామానికి చెందిన చిన్నారి నెక్కల పూడి బాంధవిక జిల్లా రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో జాతీయ స్థాయిలో ఆడేందుకు ఎంపికైంది. గ్రామానికి చెందిన నెక్కలపూడి రామ్మోహన్ కుమారుడు కిషోర్, కుమార్తెలు ఇద్దరు ఖోఖో పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర జాతీయ స్థాయిలలో గ్రామం పేరును నిలిపారని పలువురు రాజకీయ నాయకులు, అధికారులు చిన్నారుల ప్రతిభను మెచ్చుకున్నారు. నవంబర్ 28, 29 ,30 తేదీల్లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ - 14 ఖో ఖో క్రీడా విభాగంలో ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలోని యన్‌టిటిపియస్. ప్రాంగణంలోని డిఏవి పబ్లిక్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని యన్.బాంధవిక జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ క్రీడా ప్రతిభను ప్రదర్శిస్తూ ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎన్ వి ఎస్ ఎస్ ప్రసాద్ చేతుల మీదుగా బెస్ట్ ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును కైవసం చేసుకోవడమే కాకుండా 2026 జనవరిలో రాజస్థాన్లో జరగబోయే జాతీయస్థాయి ఖో ఖో క్రీడలకు ఎంపికైంది.

బాంధివికను అభినందిస్తున్న దృశ్యం

ఉత్సవమూర్తుల ఊరేగింపు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : మచిలీపట్నం పరాసు పేట సువర్చల సమేత ఆంజనేయ స్వామి దేవస్థానంలో భక్తుల సహకారంతో విశేష కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఆలపాటి రమేష్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం వందమంది పైగా దంపతులు పాల్గొని హనుమద్ వ్రతంను ఘనంగా నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా కార్యనిర్వహణాధికారి తిక్కిశెట్టి వీర వెంకట మోహన్ రావు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన స్వామి వారి ఉత్సవమూర్తులను ఊరేగింపులో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శివ నాగేశ్వరరావు, ఉమాదేవి,సురేష్, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పివి ఫణి కుమార్, భక్తులు పాల్గొన్నారు .



గన్నవరం తహశీల్దార్ కార్యాలయంలో కలెక్టర్ తనిఖీ

ప్రజాశక్తి-ఉంగుటూరు - (గన్నవరం) : జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ బుధవారం గన్నవరం మండలంలోని తహసీ ల్దారు కార్యా లయాన్ని సందర్శించి పలు రిజిస్టర్లు, దస్త్రాలను తనిఖీ చేశారు. వివిధ అంశాలకు సంబంధిం చిన రిజిస్టర్లు, నెలవారి నివేదికలు, పలు సర్వేల పురోగతి, కార్యాలయంలోని ఖాళీ పోస్టులు తదితర వివరాలపై తహసీల్దారును అడిగి తెలుసు కున్నారు. ఈ క్రమంలో ఆయన సిబ్బంది అటెండెన్స్, మూమెంట్, బౌండెడ్ లేబర్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) అర్జీల రిజిస్టర్లు, డిప్యూటీ తహసీల్దారు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ల వ్యక్తిగత రిజిస్టర్లు, మండల సర్వేయర్ల రిజిస్టర్లు, డిస్పాచ్ రిజిస్టర్, పే బిల్, ట్రెజరీ రీకన్సిలేషన్, ట్రెజరీ బిల్ రిజిస్టర్, టూర్ ప్రోగ్రాం, ల్యాండ్ అక్విజిషన్, ల్యాండ్ ఎంక్రోచ్మెంట్ యాక్ట్, ఆర్ ఓ ఆర్, కోర్టు కేసుల హౌస్ సైట్స్ తదితర రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. రిజిస్టర్లను పెండింగ్‌లో ఉంచకుండా ఏ రోజుకారోజు అప్డేట్ చేసుకోవాలని ఆయన అధికారులు, సిబ్బందికి ఈ సందర్భంగా సూచించారు.కలెక్టర్ తో పాటు మండల తహసిల్దార్ కేవీ శివయ్య, డిప్యూటీ తహసీల్దారు భవాని, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవి, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటుకు భూముల పరిశీలన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేట నియోజకవర్గంలో డిఫెన్స్ క్లస్టర్ స్థాపనకు సంబంధించి భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్) ఉన్నతాధికారులు బుధవారం జయంతిపురం, వేదాద్రి గ్రామ సమీపంలోని భూములను పరిశీలించారు. శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్, కలెక్టర్ లక్ష్మీశ, బిడిఎల్ సిఎండి ఎ.మాధవరావు, జిఎం ఎన్.సత్యనారాయణ, ఏపీఐఐసీ అధికారులు వేదాద్రి, జయంతిపురం పరిసర ప్రాంతాల్లో డిఫెన్స్ క్లస్టర్‌కు అనువైన భూభాగాలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించారు. భూముల స్థితి, రోడ్డు సౌకర్యాలు, నీటి లభ్యత, పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన ఇతర మౌలిక వసతులు వంటి కీలక అంశాలపై అధికారులు ప్రత్యక్షంగా అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా డిఫెన్స్ అధికారులు మాట్లాడుతూ డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటు కోసం

భూములను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, అధికారులు,

అవసరమైన అన్ని అనుకూల, ప్రతికూల పరిస్థితులను విశ్లేషిస్తున్నామన్నారు. సాంకేతిక మూల్యాంకనం పూర్తయ్యాక ప్రాజెక్ట్‌కు సంబంధించిన తదుపరి కార్యాచరణను ప్రారంభిస్తామని తెలిపారు. ప్రాథమిక పరీక్షలతో పాటు భూసామర్థ్యాన్ని నిర్ధారించడానికి సాయిల్ టెస్టింగ్ నిర్వహించాల్సి ఉందన్నారు. రాబోయే 15 రోజుల్లో సాంకేతిక విభాగాలు మళ్లీ వచ్చి మరిన్ని లోతైన పరిశీలనలు చేస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటుతో జగ్గయ్యపేట నియోజకవర్గం పరిశ్రమల కేంద్రంగా మారే అవకాశం ఉందని, వేలాది మంది యువతకు నేరుగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు కలుగుతాయని, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు వేగంగా అభివృద్ధి చెందుతాయని, ఈ ప్రాంత ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో బాలకృష్ణ, తహసీల్దార్ మనోహర్, ఎంపీ కార్యాలయం మోహన్‌బాబు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

పాఠశాలలో అభివృద్ధి పనులు

ప్రజాశక్తి-వీరులపాడు: జుజ్జూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలోని స్టేజీ పైకప్పు నిర్మాణానికి విశాఖ రేకుల పరిశ్రమ

యాజమాన్యం సహకరించింది. రూ.50 వేల రూపాయలతో రేకులు, ఇతర పరికరాలను అందజేయడంతో నిర్మాణం పూర్తి చేశారు. ఈ సందర్భంగా విశాఖ యాజమాన్యం హెచ్ఆర్ బాలసుబ్రమణ్యం, సీనియర్ మేనేజర్ రాంప్రసాద్‌కుమార్, బాలసుబ్రమణ్యం, ధర్మతేజ తదితరులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

అవని వార్షిక పత్రికావిష్కరణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో

మెప్మా ఆధ్వర్యంలో బుధవారం అవని వార్షిక పత్రికను జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎల్ఎఫ్ అధ్యక్షులు, పలువురు కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

అన్నదానం

ప్రజాశక్తి-మైలవరం: రామకృష్ణ కాలనీలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ హనుమద్వ్రతం పురస్కరించుకొని బుధవారం

అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గత నెల 29 నుంచి శ్రీ వెంకటేశ్వర స్వామి గానామృతం, సుందరకాండ పారాయణం, భగవద్గీత పారాయణం, హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించినట్లు దేవాలయ కమిటీ వారు తెలిపారు. అన్నదాన కార్యక్రమాన్ని దేవాలయ కమిటీ అధ్యక్షులు జూలూరు మురళీమోహనరావు, సెక్రటరీ తోకల సత్యనారాయణ పర్యవేక్షించారు.

ఆలిండియా క్రికెట్ జట్టుకు మొహిద్దీన్ ఎంపిక

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఆల్ ఇండియా యూనివర్సిటీ క్రికెట్ జట్టుకు ఎంపికైన కృష్ణాజిల్లాకు చెందిన వికెట్ కీపర్ కమ్

బ్యాట్స్‌మెన్ ఖాజా మొహిద్దీన్‌కు కృష్ణాజిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ ఎమ్.రవీంద్రచౌదరి కెడిసిఎ తరపున అభినందనలు తెలిపి పుష్పగుచ్ఛం అందించారు. బుధవారం ఇందిరాగాంధీ స్టేడియంలో క్రికెట్ నెట్ ప్రాక్టీస్‌కు వచ్చిన క్రీడాకారులతో కలిసి ఖాజా మొహిద్దీన్‌ను రవీంద్ర చౌదరి అభినందించారు.

హిందీ పరీక్షలో శ్రీనిధి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-తిరువూరు: సెప్టెంబర్‌లో దక్షిణ భారత హిందూ ప్రచార సభ ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్షల్లో తిరువూరు శ్రీనిధి విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచిన ట్లు ప్రిన్సిపాల్ ఆర్.వెంకట నారాయణ తెలిపారు. మొత్తం 22 మంది విద్యార్థులు మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానా లలో ఉత్తీర్ణత సాధించారన్నారు. ప్రాథమిక, మాధ్యమ, ప్రవేశికలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు కరస్పాండెంట్ ఎం.కిషోర్ ఉపాధ్యాయులు అభినందించారు.

గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

ప్రజాశక్తి-విజయవాడ సిటీ : వన్‌టౌన్లోని పొట్టి శ్రీరాములు చలువాది మల్లికార్జునరావు కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విజయవాడలోని పీజీ పట్టభద్రుల కోసం ఫస్ట్ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జేఎన్టీయూ కాకినాడ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సిఎస్ఆర్‌కే ప్రసాద్, సత్కార అతిథిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ వి.ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యం.బి.ఏ, యం.సి.ఏ, యంటెక్ విభాగాల నుండి 181 విద్యార్థులు పాల్గొన్నారు. ప్రసాద్ మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకమని చెప్పారు. ఆధునిక సాంకేతిక రంగంలో జరుగుతున్న వేగవంతమైన పురోగతులు, వాటి ప్రభావం, వాటిని సమర్థంగా వినియోగించే బాధ్యత యువతపై ఉందని చెప్పారు. పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. భారతీయ సంస్కృతిని కాపాడుతూ, క్రమశిక్షణతో నడుచుకుంటూ, ప్రపంచ మార్పులకు అనుగుణంగా సామర్థ్యాన్ని నిరూపించుకోవడం ప్రతి విద్యార్థి కర్తవ్యమని చెప్పారు. ఆంజనేయులు మాట్లాడుతూ విద్య వ్యక్తిగత ఎదుగుదలకు మాత్రమే కాదు, సమాజ అభివృద్ధికి కూడా అత్యంత ప్రధానమని అన్నారు. సెక్రటరీ డా. సిఎ చిట్టా అమర్ సుదీర్, ప్రిన్సిపాల్ డా.ఎస్.శరవణ కుమార్ పట్టభద్రులను అభినందించారు. అనంతరం పట్టభద్రులకు డిగ్రీ సర్టిఫికెట్లు పంపిణీ చేయడంతో పాటు పీజీ విభాగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బంగారు పతకాలు అందజేశారు.

వేదాద్రిలో హుండీల లెక్కింపు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

వేదాద్రి గ్రామంలోని శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో బుధవారం దేవదాయ ధర్మదాయ శాఖ నందిగామ డివిజన్ తనిఖీదారు జి.పవన్ కళ్యాణ్ పర్యవేక్షణలో దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వి లక్ష్మణఇందిరా దత్తు తరుపున పి.రామ్ ప్రసాద్ సమక్షంలో పది హుండీలను లెక్కించారు. మొత్తం రూ. 11,34,650 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి సురేష్‌బాబు తెలిపారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

పట్టణంలోని డాలర్స్ కాలనీలో బుధవారం ఏపీ క్రిస్టియన్ ప్రొటెక్షన్ అసోసియేషన్ ఎన్టీఆర్ జిల్లా క్రైస్తవ నాయకులు పాస్టర్ బి.చిట్టిబాబు ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఏసుదామ, అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఓబద్యా, వత్సవాయి మండల ప్రెసిడెంట్ టి ప్రకాశరావు, దైవ సేవకులు కె ఆదం, ఆదిమల్ల రామారావు, ప్రసాద్ పాల్గొన్నారు.

కల్లాల్లో ధాన్యం పరిశీలన

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు ఆర్‌డిఒ కె.మాధురి ఎ.కొండూరు మండలం కోడూరు గ్రామంలో రైతులు

ఆరబోసిన ధాన్యాన్ని బుధవారం పరిశీలించారు. వర్షం వచ్చే అవకాశం సూచనలు ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఆరబోసిన ధాన్యంను వెంటనే రైస్ మిల్లులకు తోలాలని, హమాలీలు లేని పక్షంలో ప్రక్క గ్రామంలో నుండి అయినా కూలీలను ఏర్పాటు చేస్తామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో వ్యవసాయ అధికారులు నుండి టార్పెలిన్స్ తీసుకొని ధ్యానం తడవకుండా చేసుకోవాలని, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు రైతు సేవా కేంద్రాలు ద్వారా అమ్మకాలు జరపాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-మైలవరం: మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కోయ సుధ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక భవిత సెంటర్లో వికలాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటపాటలు నిర్వహించి బహుమతులతో పాటు చిన్నారుల ఫిజియోథెరపీకి అవసరమైన న్యూరో బ్లడ్ స్టిములైజేషన్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ గౌరవ సలహాదారు, గౌరవ అధ్యక్షురాలు కొప్పు సత్యనారాయణ, శ్రీపద్మ, ఎంఈఓలు డి.రాజు, ఎల్ బాలు, మోడల్ పాఠశాల హెచ్ఎం నాగలత, భవిత సెంటర్ హెచ్ఎం రాధారాణి పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఉక్కు కళ వేదికలో బుధవారం స్వయం శక్తి, జగ్గయ్యపేట నియోజకవర్గం దివ్యాంగుల అధ్యక్షులు వడ్డెపూడి ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట జడ్జి హిమబిందు, మున్సిపాలిటీ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపాలిటీ కమీషనర్ తులసి వెంకట కృష్ణారావు పాల్గొన్నారు. పట్టణంలోని సీతారాంపురం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులతో ప్రత్యేక ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ చైర్మన్ నెట్టెం రఘురాం పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని స్మైలి హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటపోటీల్లో విజయం సాధించిన పిల్లలకు బహుమతులు ప్రదానం చేశారు. **వీరులపాడు:** జుజ్జూరు మండల కేంద్రంలో బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రూపవతి పాల్గొన్నారు. వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన దివ్యాంగులకు ప్రశంసాపత్రాలు, మోమెంటోలు అందజేశారు. **విజయవాడ సిటీ :** విజయవాడ రూరల్ మండలం జక్కంపూడి కాలనీలో ఎన్టీఆర్ జిల్లా సమగ్ర శిక్ష శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండ్లు పంపిణీ చేశారు. పలువురికి ఉపకరణాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు, ప్రధానోపాధ్యాయులు యుసఫ్, జి కరుణ, షేక్ మహబూబ్ సుభాని, మాధవి పాల్గొన్నారు.

నందిగామ: నందిగామ పట్టణం కాకాని నగర్‌లో బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి పాల్గొన్నారు. నెహ్రూ నగర్‌లోని భవిత సెంటర్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నందిగామ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జి.వందన పాల్గొన్నారు.

నందిగామలో...


మైలవరంలో...

ఇబ్రహీంపట్నం: క్రాంతి హైస్కూల్లో ప్రముఖ క్రికెటర్ రావూరి యశ్వంత్‌ను సత్కరించారు. పాఠశాల ప్రిన్సిపల్ మెతుకుమిల్లి శ్రీనివాసరావు, ఇన్చార్జులు గాయత్రి, ఉమా, మల్లేశ్వరి, విద్యార్థులు యశ్వంత్‌ను సత్కరించారు. **వత్సవాయి:** జిల్లా పరిషత్ హైస్కూల్లో, భవిత సెంటర్లో మండల విద్యాశాఖ అధికారి లాహోరి నాగరాజు నాయక్ అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిత, అద్దంకి సుధాకర్, శ్రీ విష్ణు పాల్గొన్నారు.

వైకల్యాన్ని జయించి ముందుకెళ్లాలి

• అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం వేడుకల్లో వక్తలు

బందరులో మాట్లాడుతున్న సివిల్ జడ్జి కెవి రామకృష్ణయ్య

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : వైకల్యం అనేది శరీరానికి మాత్రమే సంబంధించినదని, ధృఢమైన మనస్తత్వంతో పట్టుదలగా రాణించిన వికలాంగులు ఎంతోమంది సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ప్రధాన కార్యదర్శి , సీనియర్ సివిల్ జడ్జ్ కె.వి రామకృష్ణయ్య పేర్కొన్నారు. బుధవారం అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా మచిలీపట్నం వికలాంగుల జాతీయ హక్కుల వేదిక ఆధ్వర్యంలో బుట్టాయిపేట జ్యోతిబాపూలే విజ్ఞాన కేంద్రంలో జరిగిన సెమినార్లో సీనియర్ సివిల్ జడ్జి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కృష్ణాజిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ద్వారా వికలాంగులకు పూర్తిగా ఉచితంగా న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా సమస్యలతో ఇబ్బంది పడేవాళ్లు తమ కార్యాలయంలో సంప్రదించి పరిష్కారం పొందవచ్చన్నారు. ఈ సెమినార్‌కు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక కృష్ణా జిల్లా అధ్యక్షులు జన్ను లక్ష్మణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి హేమలత, జిల్లా కార్యదర్శి ఎం ఎస్ నారాయణ, మచిలీపట్నం కమిటీ అధ్యక్షులు మరీదు నాగబాబు పాల్గొన్నారు. **ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) :** ప్రత్యేక అవసరాలు గల బాలబాలికలలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించాలని సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఆర్.కుముదిని సింగ్ సూచించారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మచిలీపట్నం భవిత సెంటర్ లో బుధవారం జరిగిన ఆటల పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన. కుముదిని సింగ్ చిన్నారులను వారి తల్లిదండ్రులు ఉద్దేశించి మాట్లాడారు. అర్హులైన విద్యార్థులకు వీల్ చైర్, ట్రై సైకిల్‌ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సహిత విద్య జిల్లా సమన్వయకర్త కళ్ళేపల్లి ఏడుకొండలు, ఎంఈఓ 1 దుర్గాప్రసాద్ , ఎంఈఓ 2 గురు ప్రసాద్ , ఏ ఎల్ ఎస్ కోఆర్డినేటర్ రామకృష్ణ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) :** గన్నవరం మండల కేంద్రంలోని భవిత పాఠశాల ఆవరణలో రీసోర్స్ టీచర్ పి శ్రీనివాసరావు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపిడిఓ టి స్వర్ణలత మాట్లాడారు. జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి, డివైఇఓ కె రవికుమార్, ఎంఇఓ-2, బాలుర హైస్కూల్ హెచ్ ఎం ఎస్ వినీల, ఎంపిపి పాఠశాల హెచ్‌ఎం సువార్త రాణి, రీసోర్స్ టీచర్ పాల్గొన్నారు.

అలాగే గన్నవరం మండలం దావాజి గూడెంలోని స్పందన మానసిక వికాస కేంద్రంలో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గన్నవరం సివిల్ జడ్జి డా. యస్. అరుణ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సాంస్కతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఆర్థిక నిపుణులు గన్నే వెంకట్రావు, గుడివాడ హెూమియో కళాశాల విశ్రాంత ప్రొఫెసర్ శివశంకర్, విజయవాడ వెంకట మహేశ్వర చారిటబుల్ట్రస్ట్, ఐకాన్ ఎడ్యుకేషన్ అకాడమీ, స్పందన సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** మండలంలోని కవుతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీడీవో ఎండి ఇమ్రాన్ పాల్గొని మాట్లాడారు. ఫిజియోథెరపిస్ట్ ప్రత్తిపాటి కామరాజు మాట్లాడుతూ శరీరక అంగవైకల్యం ఉన్న పిల్లలకు ప్రతి బుధవారం భవిత సెంటర్‌లో ఫిజియోథెరపీ చేస్తున్నట్లు వివరించారు. ఎంఈఓ 1 జి జగన్ మోహన్ రావు, ఎంఈఓ 2 జి గోపాల్ , సమగ్ర శిక్ష క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి ఘంటసాల :** మండలంలోని శ్రీకాకుళం గ్రామంలోని భవిత కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఎన్.శివశంకర్ పాల్గొని మాట్లాడారు. శ్రీకాకుళం గ్రామసర్పంచ్ ముప్పనేని రవి ప్రసాద్, శ్రీకాకుళం జడ్పి హైస్కూల్ హెచ్‌ఎం సురేష్. ఎంపీపీ స్కూల్ హెచ్‌ఎం కష్ణారావు, భవిత కేంద్రం ఐఈఆర్పి నాగరాజు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తోట్లవల్లూరు :** తోట్లవల్లూరు భవిత కేంద్రంలో బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ వీరంకి వెంకట గురుమూర్తి పాల్గొని వికలాంగులనుఉద్దేశించి మాట్లాడారు. దివ్యాంగులు వైకల్యాన్ని జయించి ముందుకు వెళ్లాలని మాట్లాడారు. తాహసిల్దార్ ఎం.కుసుమకుమారి, ఎంఈఓ జి.వెంకటేశ్వరరావు, హెచ్‌ఎం ఫణి రాజమోహన్, ఎం. విజయశ్రీ, భవిత కేంద్రం టీచర్లు తదితరులు పాల్గొని వికలాంగులకు ప్రోత్సాహ బహుమతులు అందజేశారు. **ప్రజాశక్తి-మొవ్వ :** మొవ్వ భవిత పాఠశాలలో ప్రత్యేక అవసరాలు కలిగిన బాలబాలికలకు నిర్వహించిన పలు పోటీలలో విజేతలకు, పాల్గొన్న విద్యార్థులకు బహుమతులను అందజేశారు. గ్రామ సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు, ఎంఈఓ-1 ఏ భాను ప్రకాష్, ఎంఈఓ-2 కే శ్రీలక్ష్మి, పీఎం శ్రీ శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు నిమ్మగడ్డ ఉమాశ్రీ, ఎంపీ ఎలిమెంటరీ పాఠశాల (రెగ్యులర్) ప్రధానోపాధ్యాయులు నడకుదుటి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** విద్యార్థులకు అత్యుత్తమంగా బోధిస్తు అంగ వైకల్యం అవరోధం కాదని నిరూపించిన ఉపాధ్యాయురాలు గీతాలక్ష్మీని సత్కరించడం అభినందనీయమని ఎంఇఓ బాలాజీ అన్నారు. బుధవారం గుడివాడలోని మునిసిపల్ మోడల్ ప్రైమరీ పాఠశాలలో వర్లల్డ్ డిజెబిలిటి డే ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డానియల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి గూడూరు :** గూడూరు మండలం భవిత సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టిడిపి మండల అధ్యక్షుడు పి స్వామి నాయుడు,ఎ ంపీపీ మధుసూదన్ రావు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఎన్ ఏ బేగ్, డివైఈ ఓ బి ఎస్ సి శేఖర్ సింగ్ , ఎం ఈ ఓ పి సుబ్రహ్మణ్యం ,గూడూరు ఎస్.ఐ బషీరా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడారు. **ప్రజాశక్తి-పామర్రు :** వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పామర్రు సచివాలయం 1దగ్గర ఏర్పాటుచేసిన ఎలక్ట్రికల్ ట్రై సైకిల్స్ పంపిణీ కార్యక్రమానికి పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పి4 పథకం ద్వారా చిన్నువానిపురంకు చెందిన చల్లగా రవికుమార్,తాడంకి గ్రామానికి చెందిన కొండ్రు చిన్నయ్య, పామర్రుకు చెందిన బడే సుబ్బారావు లకు ట్రై సైకిళ్లను ఉచితంగా అందజేశారు. టిడిపి పట్టణ అధ్యక్షుడు పరసా సుబ్రహ్మణ్యం, కార్యదర్శి మంతెన రామాంజనేయులు, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వం పొందడంపై హర్షం

ప్రజాశక్తి-ఉయ్యూరు: ఏపీఎస్‌ఆర్టీసీలో అతిపెద్ద అసోసి యేషన్‌గా నిలచిన ఏపీపీటీడీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ జీఓ 96 ద్వారా ప్రభుత్వ గుర్తింపు పొందడంతో పాటు ఆం ధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ రాష్ట్రస్థాయి జాయింట్ స్టాఫ్ కౌన్సిల్లో సభ్యత్వం పొందడం హర్షణీయమని అసోసియేషన్ జిల్లా కమిటీ వర్కింగ్ ప్రసిడెంట్ ఆవుల శ్రీనివాసరావు అన్నారు. అసోసియేషన్కు జాయింట్ స్టాప్ కౌన్సిల్లో సభ్యత్వం లభించిన సందర్భంగా డిపోకమిటీ సెక్రటరీ పెరవలి మురళీకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం ఉయ్యూరు డిపో ఆవరణలో నిర్వహించిన గేట్ మీటింగ్లో లో సభ్యులు హర్షం ప్రకటించారు. సభ్యులకు మిఠాయిలు పంచి సంతోషం వ్యక్తం చేశారు. డిపోకమిటీ నాయకులు శివపార్వతి, శ్రీధర్, పిచ్చయ్య, పాండవులు, ఉమర్, ర జనీకాంత్, దాసు, ఫణి తదితరులు పాల్గొన్నారు.

డోకిపర్రు మహాక్షేత్రంలో ధ్వజారోహణం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రం లోని శ్రీ భూసమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దశమ వార్షిక సాలకట్ల బ్రహ్మో త్సవాలను పురస్కరిం చుకుని బుధవారం ధ్వజారోహణం వేడుకగా జరిగింది. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వెంకటకృష్ణారెడ్డి, సుధా దంపతుల పర్యవేక్షణలో కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ పర్యవేక్షణలో జరిగిన ధ్వజారోహణ కార్యక్రమంలో పి. నాగిరెడ్డి, ప్రసన్న దంపతులతో పాటు వెంకటలక్ష్మి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గరుత్మంతుడి రూపాన్ని ఆలయ ధ్వజస్తంభానికి ఆరోహణం చేశారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం డోకిపర్రు మహాక్షేత్రంలో ఉదయం ఏడు నుంచి పది గంటల వరకు గజ వాహనోత్సవం , 11 గంటలకు విశేష తిరుమంజనం, సాయంత్రం రథోత్సవం, ఊంజల సేవ, గరుడోత్సవం, ఆస్థానం, ఏకాంత సేవ నిర్వహించనున్నారు.

పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-కోడూరు : బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, బీసీల కోసం అనునిత్యం పోరాడుతున్న శొంఠి నాగరాజు జన్మదిన వేడుకలను ఉమ్మడి కృష్ణా జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు, రాష్ట్ర వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు తిరుపతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బీసీ సంఘ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కేకును బీసీ సంఘ నేతలు పాల్గొని కట్ చేశారు. కాగితల సుదర్శన్ రావు, బిసి సంఘ నేతలు వేముల వెంకటేశ్వరరావు, వార్డ్ మెంబర్ వేముల యాలాద్రి, తిరుపతి వీరాంజనేయులు, మాజీ ఎంపిటిసి బెల్లంకొండ కుర్మా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రైతులను పట్టించుకోని ప్రభుత్వం : కొడమంచిలి

జగన్‌తో కొడమంచిలి మహేష్, పక్కన కైలే అనిల్‌కుమార్

ప్రజాశక్తి-పమిడిముక్కల : రైతులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంతో మేలు చేసిందని పమిడి ముక్కల మండల ఉపాధ్యక్షులు కొడ మంచిలి మహేష్ అన్నారు. బుధవారం పమిడ ముక్కల మండలంలోని నాయకులు గుంటూరు జిల్లా తాడేపల్లి వైసిపి కార్యాలయంలో వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చర్యలు శూన్యమన్నారు. ప్రకృతి వైపరీత్యాలతో రైతులు ఇబ్బందిపడుతుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలా అనిల్ కుమార్, వాలంటరీ విభాగం అధ్యక్షులు వంశీ పాల్గొన్నారు

ధాన్యం పరిశీలిస్తున్న దృశ్యం

దెబ్బతిన్న ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి - పెదపారుపూడి(గుడివాడ) : దెబ్బతిన్న ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం రైతుసంఘం ఆధ్వర్యంలో పెదపారపూడి మండలంలోని వెంట్రప్రగఢ, వానపాముల, గుడివాడ మండలంలోని లింగవరం గ్రామాల్లో రైతాంగాన్ని, దెబ్బతిన్న ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీవ్రమైన సంచుల కొరత ఉందని, తార్బల్ కొరత కూడా బాగా ఉందని కొరత లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్న నిబంధనలను సడలించి రైతులకు పండించిన ధాన్యాన్ని తేమ శాతం పరిగణనలోకి తీసుకోకుండా మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో రైతు సంఘం సీనియర్ నాయకులు నీలం మురళీకృష్ణారెడ్డి, రైతు సంఘం నాయకులు శొంఠి ఉమామహేశ్వరరావు, నాగినేని వెంకట కృష్ణారావు, రైతులు దేవనబోయిన వెంకటేశ్వరరావు, సజ్జా భాస్కం రావు తదితర రైతులు పాల్గొన్నారు.

బ్రహ్మయ్య, కృష్ణారావుల అనుబంధం విడదీయలేనిది : ఎంఎల్‌సి

గొట్టిపాటి బ్రహ్మయ్య, మండలి కృష్ణారావులకు నివాళులర్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఘంటసాల : గొట్టిపాటి బ్రహ్మయ్య, ఎంవీ కృష్ణారావుల అనుబంధం విడదీయలేనిదని ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. బుధవారం ఘంటసాలలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో శాసన మండలి మాజీ చైర్మన్, పద్మభూషణ్ గొట్టిపాటి బ్రహ్మయ్య 127వ జయంతి, ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకల సందర్భంగా గురు శిష్య సంస్మరణ సభ, విజయవాడ ఆస్టర్ రమేష్ హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ ఆలపాటి రాజా, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, బ్రహ్మయ్య కుటుంబ సభ్యులు బ్రహ్మయ్య, కష్ణారావు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ గొట్టిపాటి బ్రహ్మయ్య, ఎంవీ కష్ణారావు విద్యార్థి దశ నుంచి సమాజానికి సేవలు, అనేక త్యాగాలు చేసి విలువలు కలిగిన జీవితాలు గడిపి స్ఫూర్తిప్రదాతలుగా నిలిచారన్నారు. మాజీ ఏఎంసీ చైర్మన్ తుమ్మల చౌదరిబాబు, జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకష్ణ, డీసీ చైర్మన్ అయినపూడి భానుప్రకాష్, స్వచ్ఛ ఘంటసాల కన్వీనర్ గొర్రెపాటి సురేష్, వేమూరి సాయి వెంకటరమణ, జ్యేష్ఠ రాజశేఖర్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, బ్రహ్మయ్య మనుమడు గొట్టిపాటి జవహర్ - నీరజ దంపతులు, ముని మనుమడు కొండపల్లి భానుప్రసాద్ - కళ్యాణి దంపతులు, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో ఐఎఎస్ అధికారి

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి గ్రామంలో ఉన్న శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని త్రిపుర కేడర్ ఐఎఎస్ అధికారి డాక్టర్ జిఎస్ జి అయ్యంగార్ దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ సూపర్డెంట్ అచ్యుత మధుసూదన్‌రావు ఆలయ మర్యాదలతో సత్కరించి, ప్రసాదాలను అందించారు.

మోపిదేవి డిప్యూటీ ఎంపిడిఓగా రుక్మిణి

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండలానికి డిప్యూటీ ఎంపీడీవోగా రుక్మిణి పదవి బాధ్యతలు స్వీకరించారు. మచిలీపట్నం నుంచి ప్రమోషన్పై మోపిదేవి డిప్యూటీ ఎంపీడీవోగా వచ్చారు. గ్రామ సచివాలయాలపై పర్యవేక్షణ నిమిత్తం ప్రభుత్వం కొత్తగా మండలానికి ఒకరు డిప్యూటీ ఎంపీడీవో గా నియమించారు. వీరు మండలం లో ఉన్న 12 గ్రామ సచివాలయాలపై పర్యవేక్షణ చేస్తారని ఎండిఓ జంగం స్వర్ణ భారతి తెలిపారు.

సాగు సిరులకు పంచసూత్రాలు : కలెక్టర్

ప్రజాశక్తి-నందిగామ

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే పంచ సూత్రాల లక్ష్యమని, రైతులు ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని సాధికారత సాధించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. బుధవారం నందిగామ మండలం ఐతవరంలో రైతుసేవా కేంద్రంలో జరిగిన రైతన్నా.. మీకోసం కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతును రాజును చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు అనే అయిదు విధానాలతో స్పష్టమైన కార్యాచరణతో ముందుకెళ్తోందని వివరించారు. డ్రిప్, స్ప్రింకర్ల సేద్యాన్ని విస్తరించి, నీటి వినియోగ సామర్థ్యాన్ని 40 శాతం 50 వరకు పెంచి రైతు ఉత్పాదకతలో ప్రగతికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నీటి వనరుల సమర్థ వినియోగం, లాభాలు ఎక్కువగా వచ్చే ఉద్యాన పంటలను సాగు చేయడంతో పాటు వ్యవసాయ డ్రోన్లు, యంత్ర పరికరాలను ఉపయోగిస్తూ అగ్రీ టెక్‌కు చేరువకావాలన్నారు. ప్రభుత్వాలు అమలుచేస్తున్న అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్, పీఎం ఫసల్ బీమా యోజన, వాతావరణ ఆధారిత పంటల బీమా తదితర పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాడి పశువులు, జీవాల పెంపకం వల్ల అదనపు ఆదాయాన్ని పొందవచ్చని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడీ ఐకే శ్రీనివాసరావు, గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, స్థానిక రైతులు పాల్గొన్నారు.

నందిగామలో 'రైతన్న మీ కోసం'లో పాల్గొన్న కలెక్టర్ లక్ష్మీశ

26న రంగానాడు బహిరంగ సభ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: వంగవీటి మోహనరంగా వర్ధంతి సందర్భంగా ఈ నెల 26న విశాఖలో రంగానాడు పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు రాధా రంగా రాయల్ అసోసియేషన్ కన్వీనర్ గాదె బాలాజీ తెలిపారు. హోటల్ నోవా టెల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా రాధా రంగ రాయల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రంగనాడు పోస్టర్‌ని రంగా కుమార్తె వంగవీటి ఆశా కిరణ్ ఆవిష్కరించారు. రాధా రంగా మిత్ర మండలి చేసే కార్యక్రమాలలో తాను పాల్గొని సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వంగవీటి శంతన్ కుమార్, గాదె బాలాజీ, ఆమంచి స్వాములు, సుధాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనే ధ్యేయం

ప్రజాశక్తి-వీరులపాడు: జుజ్జూరు గ్రామంలోని సచివాలయంలో వాసవ్య మహిళ మండలి ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ సెక్రటరీ మిర్జావలి మాట్లాడుతూ పిల్లలని వారి ఆశయాలకు అనుగుణంగా చదివించాలని, వారి ఉన్నతమైన భవిష్యత్తుకు మంచి మార్గం చూపాలని తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవ్య మహిళ మండలి కమ్యూనిటీ సోషల్ వర్కర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేటలో గ్రామసభ

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: నవాబుపేట గ్రామంలో బుధవారం గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిపి బి.లక్ష్మీనారాయణ, ఏసిపి తిలక్, సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా

పెనుగంచిప్రోలు ఎస్సై అర్జున్ మాట్లాడుతూ డిజిటల్ అరెస్టుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. రాబోయే పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఎన్నికలకు సంబంధించి ఏ పనినైనా గ్రామంలో ప్రశాంత వాతావరణంలో ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.

శ్రీధర్‌కు సత్కారం

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం, కోహాన్స్ సంస్థ సహకారంతో మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ నిర్వహణలో గత నెల 22, 23 తేదీలలో విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఘనంగా జరిగిన 'జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు' విజయవంతానికి తమ సహకారం అందించిన సందర్భాన్ని పురస్కరించుకుని బుధవారం విజయవాడ వెస్ట్ ఎమ్మెల్యే కార్యాలయం కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ని జాతీయ సాంస్కృతిక ఉత్సవాల నిర్వహణ కమిటీ కన్వీనర్ కలిమిశ్రీ, కార్యదర్శి యేమినేని వెంకటరమణ, కార్యనిర్వాహక కార్యదర్శి చొప్పా రాఘవేంద్రశేఖర్ సత్కరించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి శ్రీధర్ మాట్లాడుతూ రెండు రోజుల పాటు జరిగిన ఉత్సవాల్లో వివిధ రాష్ట్రాలకు చెందిన కవులు, రచయితలు, కార్టూనిస్టులు, కళాకారులు పాల్గొనటం విజయవాడకు గర్వకారణమన్నారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటీకరించొద్దు : సిఐటియు



ఎంఇఒ పద్మకు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

ప్రజాశక్తి-నందిగామ: మధ్యాహ్న భోజన ఏజెన్సీలను ప్రైవేటుకు అప్పగిస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ హెచ్చరించారు. బుధవారం నందిగామ మండల విద్యాశాఖ అధికారి పద్మకు మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ స్మార్ట్ కిచెన్‌ల పేరుతో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేట్ వారికి అప్పగించాలనే ఆలోచనలను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ కిచెన్ల వల్ల ఒకచోట వంట చేసి ఇతర ప్రాంతాల్లోని స్కూళ్లకు బాక్సుల్లో ఆహార పదార్థాలు పంపించడం వల్ల పిల్లలు వేడి ఆహారానికి దూరమౌతారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో వంట షెడ్లను శాశ్వత ప్రాతిపదికన నిర్మించి, ఒక్కొక్క విద్యార్థికి కనీసం రూ.20 చొప్పున మెనూ చార్జీలు కేటాయించి, స్థానికంగా కార్మికులే వంట చేసి పిల్లలకు ఆహారాన్ని అందించాలని, స్మార్ట్ కిచెన్ల పేరుతో ప్రైవేట్ సంస్థలకు పథకాన్ని అప్పగించే ఆలోచలను రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల్లో కిచెన్ షెడ్లు నిర్మించాలని, పథకం అమలుకు మౌలిక సౌకర్యాలు కల్పించాలని, కార్మికులకు కనీసం రూ.10 వేలు వేతనం ఇవ్వాలని, ధరల పెరుగుదలకు అనుగుణంగా ఒక్కొక్క విద్యార్థికి రూ.20 మెనూ చార్జీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నందిగామ కార్యదర్శి కె.గోపాల్, సుశీల, తులసమ్మ, దుర్గ, మోలాబి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పేరెంట్స్ సమావేశాలను ప్రచార కేంద్రాలుగా మార్చొద్దు : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-నందిగామ: ఈ నెల 5న జరగబోతున్న మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాలకు టిడిపి కార్యకర్తలు, నాయకులు హాజరు కావాలని సిఎం ఆదేశించడాన్ని వ్యతిరేకిస్తున్నామని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు గోపినాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశాలు విద్యార్థుల సమస్యలు, విద్యారంగ అభివృద్ధి గురించి చర్చించే వేదికగా ఉండాలని, రాజకీయ వేదికలుగా మారకూడదని అన్నారు. ఒకవైపు విద్యాసంస్థల్లోకి విద్యార్థి సంఘాలు రాకూడదని సర్క్యులర్ రిలీజ్ చేసిన కూటమి ప్రభుత్వం ఇంకో వైపు నేరుగా పాఠశాలల టీచర్స్ పేరెంట్స్ సమావేశాలకు కార్యకర్తలు హాజరుకావాలని ఆదేశించడం విడ్డూరంగా ఉందన్నారు. నారా లోకేష్ విద్యాసంస్థల్లో రాజకీయ ప్రసంగాలొద్దు, కార్యకలాపాలు వద్దు, జెండాలు వద్దు అని చెప్తూనే వారి పార్టీ కార్యకర్తలతో టీచర్స్ పేరెంట్స్ సమావేశాలు నిర్వహించాలనుకోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. టీచర్స్ పేరెంట్స్ సమావేశాలకు విద్యార్థి సంఘాలకు అనుమతులు ఇచ్చి, విద్యార్థి సమస్యలపై చర్చించాలన్నారు. టిడిపి కార్యకర్తలు ఈ మీటింగ్‌కి హాజరైతే విద్యార్థులు, తల్లిదండ్రులు ఎక్కడికక్కడ అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.

డ్రైనేజీ ఆక్రమణ

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ రామన్నపేట రోడ్డులో సుమారు రూ. 78 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన పెద కాలవను కొంతమంది అక్రమార్కులు ఆక్రమించుకొని ఆక్రమ కట్టడాలు కడుతున్నారు. మురుగు నీరు

పై నుండి కిందకు పారుదల కాకుండా వారి స్వార్థం కోసం అడ్డు కుంటున్నారు. మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహము వ్యక్తం చేస్తున్నారు. చక్రాల బజార్ సమీపముగా కాలవ అక్రమాలు చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి న్యాయము చేయాలని ప్రజలు కోరుతున్నారు. మున్సిపల్ కమిషనర్ లోవరాజు స్పందించి ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది డ్రెయినేజీపై వున్న అక్రమ కట్టడాలను తొలగించే ఏర్పాట్లు చేశారు.

కొండపల్లి దర్గా పరిశీలన

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లిలోని హజరత్ సయ్యద్ షాబుఖారీ బాబా దర్గా ఉరుసు మహోత్సవం నిర్వహణకు విటిపిఎస్ నుండి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని చీఫ్ ఇంజనీర్ శివ రామాంజనేయులు తెలిపారు. దర్గాకు వెళ్లే బ్రిడ్జి కింద తవ్వకాలు జరపడంతో పునాదులు బలహీనపడటంతో ఉరుసు నిర్వహణ కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. దీంతో బుధవారం దర్గా, బ్రిడ్జిని టిడిపి నాయకులు జంపాల సీతారామయ్యతో కలిసి సందర్శించారు. రైల్వే ట్రాక్ నిర్మాణంలో భాగంగా ఇనుప బ్రిడ్జి పునాదులు దెబ్బతిన్నా సంగతి వాస్తవమేనని, వీలైనంత త్వరగా పూర్తి భద్రతతో బ్రిడ్జిని పటిష్టం చేస్తామని తెలిపారు. ఉరుసు సమయంలో కాలినడక మార్గం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఉరుసు మహోత్సవాలకు

సదుపాయాల కల్పనకు తమ వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అల్తాఫ్ బాబా, డాక్టర్ ఎన్‌టిటిపిఎస్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ సీఈ శ్రీధర్, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు షేక్ మహబూబ్ సుభాని పాల్గొన్నారు.

క్రమశిక్షణతో చదివితే మంచి ఫలితాలు

ప్రజాశక్తి-జి.కొండూరు

స్థానిక సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని బుధవారం ఎస్ఇ ఆర్ రామ్మోహనరావు సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్ లో పదవ తరగతి చదువుతున్నా విద్యార్థులతో ముచ్చట్టించారు. క్రమశిక్షణతో చదివి మంచి ఫలితాలు సాధించాలని కోరారు. ఆయన ప్రత్యేక అధికారి హోదాలో ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన సతీమణి విశ్రాంత ఆంగ్ల ఉపాధ్యాయిని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జిఎం సుజాత చేతుల మీదుగా విద్యార్థులకు చలి తీవ్రత నుంచి రక్షించుకునేందుకు విద్యార్థులకు మంకీ క్యాప్ లను బహూకరించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసిన అనంతరం విద్యార్థులకు పండ్లను పంచిపెట్టారు.

వక్ఫ్ ఆస్తులను రిజిస్ట్రేషన్‌ను చేయాలి

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: అన్ని వక్ఫ్ ముత్వల్లిలు అడ్మినిస్ట్రేటివ్ కమిటీలు సంబంధిత వ్యక్తులు ఈ నెల 5 నాటికి సంబంధిత వక్ఫ్ ఆస్తుల వివరాలను పోర్టల్‌లో అప్‌లోడ్ చేయడానికి తమ వంతు ప్రయత్నం చేయాలని ముస్లిం

జెఏసి కన్వీనర్ మునీర్ అహ్మద్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. సాంకేతిక లోపాలు లేదా మరేదైనా కారణం వల్ల డిజిటలైజేషన్ లేదా అప్‌లోడింగ్ పని పూర్తి కాకపోతే support-umeed@gov.inను సంప్రదించి సందేశం పంపాలని తెలిపారు. పోర్టల్ లోపాలు, తప్పులు లేదా ఇతర సమస్యలు, వివరాలు అప్‌లోడ్ చేయబడుతున్న మొబైల్ నంబర్, దరఖాస్తు నంబర్‌ను నమోదు చేయాలని తెలిపారు. సమయం చాలా తక్కువగా ఉన్నందున అందరూ తమ వక్ఫ్ ఆస్తుల వివరాలను పోర్టల్‌లో అప్‌లోడ్ చేయడానికి ప్రయత్నిస్తూనే ఉండాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.